


RNI.NO.APTEL/2023/87681

# పబ్లిక్ రూల్

తెలుగు వార్తా దినపత్రిక



అనకాపల్లి | సంపుటి 02 | సంచిక 264 | 18 ఫిబ్రవరి 2025 | వెల -1 పేజీలు -8

# మీడియా స్వేచ్ఛను హరిస్తారా?

## నిజాలు నిర్భయంగా రాసే మీడియా స్వేచ్ఛను హరిస్తే ఊరుకునేది లేదు

### ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఎలక్ట్రానిక్ మీడియా అనకాపల్లి జిల్లా

### అధ్యక్షులు అధికారి జగదీష్

అనకాపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



విశాఖ ఆర్డీవో శ్రీలేఖ వైఖరిపై ఏపీఈఎంజేఏ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు అధికారి జగదీష్ మండిపడ్డారు.దళితుల భూములపై పోరాడుతున్న లీడర్ పత్రికా ఎడిటర్ వి రమణమూర్తి పై విశాఖ ఆర్డీవో శ్రీలేఖ నోటీసులు ఇవ్వడం చట్ట విరుద్ధమని, నిజాలు నిర్భయంగా రాస్తే తన అధికారాన్ని దుర్వినియోగం చేసి నోటీసులు ఇస్తారా? మీడియా స్వేచ్ఛను హరిస్తారా? అని ఏపీఈఎంజేఏ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు అధికారి జగదీష్ అన్నారు. ఉత్తరాంధ్రలో ఎన్నో అవకతవకలను ప్రభుత్వ అధికారుల అవినీతిని వెలుగులోకి తీసుకువచ్చిన వ్యక్తి లీడర్ రమణమూర్తి అని, అటువంటి నిజాయితీ గల వ్యక్తిపై తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ లీగల్ నోటీసులు పంపించడాన్ని తప్పు పట్టారు. వెంటనే ఆర్డీవో శ్రీలేఖ లీడర్ రమణమూర్తి పై పెట్టిన కేసును ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో జర్నలిస్టు సంఘాల నుంచి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు

# ఆర్డీవో శ్రీలేఖ వ్యవహార శైలిపై కదం తొక్కిన జర్నలిస్ట్ సంఘాలు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు

## మీడియా స్వేచ్ఛను కాపాడాలి: జర్నలిస్టు సంఘాలు

**లీడర్ పత్రికా సంపాదకులు వి.వి రమణమూర్తికి ఇచ్చిన నోటీసులను తక్షణమే వెనక్కి తీసుకోవాలి: ప్రజా సంఘాలు**

**ఆర్డీవో శ్రీలేఖను తక్షణమే సస్పెండ్ చేయాలని కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ కు వినతిపత్రం అందజేసిన జర్నలిస్టు సంఘాలు,ప్రజా సంఘాలు, దళిత సంఘాలు**

**ఆర్డీవో శ్రీలేఖ పై చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రజా సంఘాలు హెచ్చరిక**

విశాఖ ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)







ముదపాక దళితుల భూములపై నిజాలను వెలికితీసే లీడర్ దినపత్రిక సంపాదకులు వివి రమణమూర్తి పై విశాఖ ఆర్ డి ఓ శ్రీలేఖ ఇచ్చిన నోటీసులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ప్రజా సంఘాలు దళిత సంఘాలు జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేశాయి. దీనికి సంబంధించి విశాఖ కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్ట్ సంఘ నాయకులు, దళిత సంఘ నాయకులు ఆందోళన నిర్వహించారు. అనంతరం ఆర్డీవో శ్రీలేఖ పై తక్షణమే చర్యలు తీసుకోవాలి,లీడర్ పత్రికా సంపాదకులు వివి రమణమూర్తికి వచ్చిన నోటీసులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని విశాఖ కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ కి జర్నలిస్టు సంఘ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, దళిత సంఘ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ కు ఆర్డిఓ శ్రీలేఖ వ్యవహార శైలీ పలు అనుమానాలకు తావునిస్తుందని పిఒడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఎం లక్ష్మి, జర్నలిస్టు సంఘ నాయకులు ఎం శ్రీనివాసరావు లు వివరించారు.నిజాలు నిర్భయంగా రాసి,ఎన్నో అవినీతి అక్రమాలను వెలికి తీసిన లీడర్ పత్రికా సంపాదకులు వివి రమణమూర్తికి ఇచ్చిన నోటీసులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని,ఆర్డీవో శ్రీలేఖ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ కు పి ఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఎం లక్ష్మి, జర్నలిస్టు సంఘ నాయకులు ఎం శ్రీనివాసరావు లు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది,రాజకీయ ఖైదీల విడుదల కమిటీ కన్వీనర్ కే పద్మ, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు ఎన్ స్వామి సుబ్బారావు, ఏపీయూడబ్ల్యూజే నాయకులు బాలు, జాప్ యూనియన్ నాయకులు సూర్య,అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మళ్ల భాస్కరరావు, ఏపీయూడబ్ల్యూజే నాయకులు కోయిలాడ చంద్రశేఖర్,లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మనభూమి సత్యనారాయణ,ఆకుల నాగేశ్వరరావు,వ్యవసాయ కూలీల సంఘం జిల్లా నాయకులు, ప్రముఖ జర్నలిస్టు ఆకుల నాగేశ్వరావు, చోడవరం జర్నలిస్ట్ ఫోరం నాయకులు ప్రగడ శ్రీనివాసరావు,ముదపాక భూముల బాధితుడు నీలాపు రమణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోదాదాశి సుధాకర్, చైతన్య మహిళా సమైక్య ప్రతినిధి లలిత, జర్నలిస్టులు ఉషారాణి, ఆనంద్, భాస్కరరావు, వేణుగోపాలరావు, రమణమూర్తి డి లలిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్.. ఎన్నికల కమిషనర్‌గా వివేక్ జోషి

**నేటితో ముగియనున్న ప్రస్తుత సీఈసీ రాజీవ్ కుమార్ పదవీకాలం**

**సీఈసీ, ఈసీ ఎంపిక కోసం మోదీ నేతృత్వంలోని త్రిసభ్య కమిటీ సమావేశం**

**కమిటీ సూచించిన పేర్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం**

**ఆ వెంటనే విడుదలైన గెజిట్ నోటిఫికేషన్లు**

**2029 జనవరి 26 వరకు సీఈసీగా కొనసాగనున్న జ్ఞానేశ్ కుమార్**

ఢిల్లీ ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

భారత ఎన్నికల సంఘం నూతన కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు గత రాత్రి వేర్వేరుగా రెండు గెజిట్ నోటిఫికేషన్లు విడుదలయ్యాయి. ప్రస్తుత సీఈసీ రాజీవ్ కుమార్ పదవీ కాలం నేటితో ముగియనుంది. ఈ నేపథ్యంలో సంప్రదాయం ప్రకారం ఎన్నికల కమిషనర్లలో సీనియర్ అయిన జ్ఞానేశ్ కుమార్‌ను సీఈసీగా ఎంపిక చేశారు. జ్ఞానేశ్ కుమార్ స్థానంలో ఎన్నికల కమిషనర్‌గా వివేక్ జోషిని ఎంపిక చేశారు. మరో ఈసీగా సుఖ్‌బీర్ సింగ్ ఉన్నారు.

అంతకుముందు ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల కమిటీ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ (ఈసీ) పదవులను చేపట్టబోయే వ్యక్తుల పేర్లను ఖరారు చేసింది. త్రిసభ్య కమిటీలో మోదీతోపాటు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఉన్నారు. కమిటీ చేసిన సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. ఆ వెంటనే అధికారిక ప్రకటన విడుదలైంది. ఎన్నికల కమిషనర్ల నియామకాలకు సంబంధించి 2023లో తీసుకొచ్చిన చట్టం ప్రకారం చేపట్టిన తొలి ఎంపికలు ఇవే కావడం గమనార్హం.

61 ఏళ్ల జ్ఞానేశ్వర్ కుమార్ కేరళ క్యాడర్‌కు చెందిన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. నిరుడు మార్చిలో ఎన్నికల కమిషనర్‌గా నియమితులయ్యారు. ఆర్టికల్ 370 రద్దు కోసం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లు రూపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. గతేడాది జనవరిలో సహకార శాఖ కార్యదర్శిగా పదవీ విరమణ చేశారు. సీఈసీగా ఎన్నికైన ఆయన 2029 జనవరి 26 వరకు ఆ పదవిలో కొనసాగుతారు. ఆయన పర్యవేక్షణలోనే ఈ ఏడాది చివరల్లో బీహార్, వచ్చే ఏడాది తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇక, ఎన్నికల అధికారిగా నియమితులైన వివేక్ జోషి 1989 హర్యానా క్యాడర్‌కు చెందిన వారు. ప్రస్తుతం ఆయన హర్యానా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నారు.



# జనసేన ఆవిర్భావ వేడుకలపై కీలక నిర్ణయం




**మార్చి 14న పిఠాపురంలో జనసేన ఆవిర్భావ వేడుకలు-పవన్ ప్రతిపాదన మేరకు నిర్ణయం**

**జనసేన ఘన విజయం తర్వాత తొలి ఆవార్భావ వేడుకలు**

పిఠాపురం( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

జనసేన ఆవిర్భావ వేడుకలకు సంబంధించి ఆ పార్టీ కీలక ప్రకటన చేసింది. మార్చి 14న జనసేన ఆవిర్భావ వేడుకలు జరగనున్నాయి. ఈ వేడుకలను జనసేనాని పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురంలో నిర్వహించాలని జనసేన నిర్ణయించింది. సార్వత్రిక ఎన్నికల్లో జనసేన 100 శాతం స్ట్రైక్ రేట్ తో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వ ఏర్పాటులో జనసేన కీలకపాత్రను పోషించింది. ఘన విజయం తర్వాత మొదటి ఆవిర్భావ సభ కావడంతో... సభకు భారీ ఏర్పాట్లు చేయనున్నారు. పవన్ కల్యాణ్ ప్రతిపాదన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.

## శ్రీశైలం మల్లన్న బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం



అమరావతి,

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును భ్రమరాంభ మల్లికార్జున స్వామి ఆలయ ఈవో ఎం.శ్రీనివాసరావు, పండితులు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆహ్వానించారు. శ్రీశైలం మహాక్షేత్రంలో ఈనెల 19వ తేదీ నుంచి మార్చి 1 వరకు మహోత్సవాలు జరుగుతున్నాయని సీఎంకు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు రావాలని సీఎం చంద్రబాబును ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎంకు ఆలయ పండితులు స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించి ఆశీర్వదించారు.

**దేశానికి సరైన సమయంలో సరైన నేత ప్రధానిగా ఉన్నారు: తిరుపతిలో సీఎం చంద్రబాబు**

## దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు అభివృద్ధికి ప్రధాన ఆదాయ వనరులు


**తిరుపతిలో ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

తిరుపతి

టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో మనం చాలా ముందున్నామని వ్యాఖ్యలు

తిరుపతిలో అంతర్జాతీయ దేవాలయాల సదస్సు (ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో)ను ప్రారంభించిన అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగించారు. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు ప్రధానమంత్రిగా ఉన్నారని చంద్రబాబు కొనియాడారు. టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో మనం చాలా ముందున్నామని, దేశంలో యువత ఎక్కువగా ఉండడం మనకు మరో అదృష్టమని అన్నారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలో ఒకటి లేదా రెండో స్థానానికి ఎదగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.

టెక్నాలజీ సాయంతో ఆలయాల్లో కార్యక్రమాలు సులభతరం అవుతున్నాయని అన్నారు. దేవుడి పేరిట సమాజానికి సేవ చేసేందుకు ఎంతో మంది ముందుకు వస్తున్నారని తెలిపారు. దేవుడికి సేవ చేయడం అన్నిటి కంటే ఎంతో గొప్పది అని పేర్కొన్నారు. తిరుమల బాలాజీ అంటే కోట్ల మంది భక్తులకు నమ్మకం, ప్రగాఢ విశ్వాసం అని వివరించారు. 3



## గుంటూరు జిల్లా రోడ్డు ప్రమాద ఘటనపై మృతులకు సంతాపం ప్రకటించిన మంత్రి దుర్గేష్

గుంటూరు



వ్యవసాయ కూలీ పనులకు వెళ్తూ దురదృష్టవశాత్తు గుంటూరు జిల్లా నారాకోడూరు-బుడంపాడు గ్రామాల మధ్య రోడ్డు ప్రమాదంలో ముగ్గురు కూలీలు దుర్మరణం చెందిన ఘటన కలచి వేసిందని జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కందుల దుర్గేష్ విచారం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం ప్రమాద వార్త తెలిసిన 3

## జీబిఎస్ వ్యాధిపై ఎలాంటి ఆందోళన వద్దు..

**జీబిఎస్ పై ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది.**

**-రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి.**

ఏలూరు,



జీబిఎస్ వ్యాధిపట్ల ప్రజలెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి పేర్కొన్నారు. ఈ వ్యాధిపై ప్రజల్లో అపోహలు తొలగించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఏలూరు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర మెడిసిన్స్, ఇంజక్షన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్డియాలజీ, న్యూరాలజీ జనరల్ మెడిసిన్ విభాగాల్లో అత్యవసర మందులు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిబిఎస్ వ్యాధి గురించి వివిధ జిల్లాల్లో వార్తలు వస్తున్న నేపథ్యంలో దానికి అత్యవసరమైన ఇమ్యూనోగ్లోబ్యులిన్ ఇంజక్షన్లు అందుబాటులో ఉంచాలన్నారు. జీబిఎస్ 3

## మహా కుంభమేళాలో మంత్రి లోకేష్ దంపతుల పుణ్యస్నానాలు



3

## గులియన్ బారే సింద్రోమ్ వ్యాధిపై సీఎం సమీక్ష



ఉండవల్లి

గులియన్ బారే సింద్రోమ్ వ్యాధిపై ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష. హాజరైన మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు, అధికారులు.

## చిలుకూరు ఆలయం అర్చకుడు రంగరాజన్‌పై దాడి నిందితుడికి పోలీసు కస్టడీ

**వీరరాఘవ రెడ్డిని మూడ్రోజుల పోలీసు కస్టడీకి అనుమతించిన కోర్టు**

చిలుకూరు

చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి కేసులో ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డి కస్టడీకి కోర్టు అనుమతించింది. వీరరాఘవరెడ్డిని మూడ్రోజుల 3




## జీబీఎస్ వ్యాధికి చికిత్స అన్ని ప్రధాన ఆస్పత్రుల్లో ఉంది: సత్యకుమార్

**జీబీఎస్ కేసుల పట్ల అప్రమత్తంగా ఉన్నామన్న మంత్రి సత్యకుమార్**

**- గుంటూరు, విశాఖ సహా 6 ఆస్పత్రుల్లో ఎక్కువ కేసులు ఉన్నాయని వెల్లడి**

గుంటూరు, విశాఖ

గులియన్-బారే సింద్రోమ్(%+దీూ%) కేసుల పట్ల వైద్యారోగ్య శాఖ అప్రమత్తంగా ఉందని ఆ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. వైద్యారోగ్య శాఖ తీసుకుంటున్న చర్యలపై సీఎం సమీక్ష చేశారని తెలిపారు. గత ఏడాది రాష్ట్రంలో 301 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. గుంటూరు జీజిహెచ్?లో అత్యధికందా కేసులు 3



# దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు అభివృద్ధికి ప్రధాన ఆదాయ వనరులు

ఏపీలోని దేవాలయాల్లో మౌలిక వసతులు పెంచామని వెల్లడించారు. ఏడు నెలల్లోనే దేవాలయాలకు రూ.134 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. రాష్ట్రంలోని అర్చకులకు వేతనాలు, వేద పాఠశాలలకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రముఖ ఆలయాలకు కమిటీలు ఏర్పాటు చేసి కార్యక్రమాల నిర్వహణ చేపడుతున్నామని వివరించారు.

దేవాలయాలు ఆధ్మాత్మిక కేంద్రాలే కాదు... ప్రధాన ఆదాయ వనరులు కూడా అని అభిప్రాయపడ్డారు. దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రస్తుతం కాలంలో అందరూ ఆధ్యాత్మికత వైపు అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. ఎందరో భక్తులు రూ.కోట్లలో విరాళాలు ఇస్తున్నారని వెల్లడించారు. విరాళాలను విద్య, వైద్యం, ఇతర సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని తెలిపారు.

ఏపీలోని దేవాలయాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, దేవాలయాల్లో పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. తిరుమలలో 75 శాతం పచ్చదనం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో ఆలయాలది ప్రధాన పాత్ర అని తెలిపారు.

నాడు ఎన్టీఆర్ ఏపీ దేవాలయాల్లో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారని చంద్రబాబు గుర్తుచేశారు. ఇవాళ నిత్యం లక్షల మంది అన్న ప్రసాదం స్వీకరిస్తున్నారని వివరించారు. దేశ విదేశాల్లో వెంకటేశ్వరస్వామి ఆలయాలు పెరుగుతున్నాయని, ఇంకా పెరగాలని ఆకాంక్షించారు. ఏపీలో దేవాలయాల సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు అభివృద్ధికి ప్రధాన ఆదాయ వనరులని సీఎం చంద్రబాబు అన్నారు. దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం ప్రత్యేక పాత్ర పోషిస్తోందని తెలిపారు. తిరుపతిలో ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పో కార్యక్రమం జరగగా ఈ కార్యక్రమానికి 3 రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. నేటి నుంచి 3 రోజుల పాటు జరిగే ఈ ఎక్స్‌పో ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్, గోవా సీఎం ప్రమోద్ సావంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఈ ఎక్స్‌పోలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పీ-4 విధానంలో దేశంలో మౌలిక వసతులు మరింత పెరగాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీలోని దేవాలయాల్లో మౌలిక వసతులు పెంచామని 7 నెలల్లోనే దేవాలయాలకు రూ.134 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. అర్చకులకు జీతాలు ఇస్తున్నామని వేదపాఠశాలలకు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి గొప్ప రాజధాని కట్టుకుంటున్నామని అమరావతి అన్ని రంగాల్లో గొప్పగా ఉండాలనేది మా ఆకాంక్ష అని అన్నారు. ఏపీలోని దేవాలయాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ వ్యవస్థ మనదేశానికి అతిపెద్ద బలమని సీఎం అన్నారు. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో దేవాలయాలది ప్రధాన పాత్ర అని కొనియాడారు. ఏపీలోని దేవాలయాల్లో అన్నదానం కార్యక్రమాన్ని అప్పట్లో ఎన్టీఆర్ ప్రారంభించారని తెలిపారు. దేశ విదేశాల్లో బాలాజీ ఆలయాలు పెరుగుతున్నాయని ముందు ముందు ఇంకా పెరగాలని అన్నారు. దేశానికి సరైన సమయంలో సరైన నేత ప్రధానిగా ఉన్నారని కొనియాడరు. టెక్నాలజీ అందిపుచ్చుకోవడంలో మనం చాలా ముందున్నామని దేశంలో యువత ఎక్కువగా ఉండటం మనకు మరో అదృష్టమని అన్నారు. 2047 నాటికి మనం నెంబర్ వన్ లేదా నెంబర్ టూకు చేరుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు.

కుంభమేళాలో 55 కోట్లమంది భక్తులు పుణ్యస్నానాలు చేశారు. ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతికి వచ్చిన అందరికీ స్వాగతం. ఇవాళ ప్రతి ఇంట్లో ఒక ఏఐ నిపుణుడు తయారవుతున్నాడు. టెక్నాలజీ వినియోగంతో మనం మరింత ముందుకెళ్లాలి. అంతే కాకుండా ఆధ్యాత్మికత వైపు అందరూ అడుగులు వేస్తున్నారు. ఎందరో భక్తులు రూ.కోట్ల విరాళాలు ఇస్తున్నారు. ఆ విరాళాలను పేదల శ్రేయస్సు కోసం ఖర్చు చేస్తున్నాము.-

# మహా కుంభమేళాలో మంత్రి లోకేష్ దంపతుల పుణ్యస్నానాలు

ప్రయాగరాజ్ (యుపి):

ప్రయాగరాజ్ మహా కుంభమేళాలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దంపతులు పుణ్యస్నానాలు చేశారు. త్రివేణి సంగమం షాహి స్నానఘట్టంలో సాంప్రదాయబద్ధంగా స్నానాన్ని ఆచరించి గంగాదేవికి పూజలు చేసి, హారతులు ఇచ్చారు. పితృదేవతలను స్మరించుకుంటూ బ్రాహ్మణులకు వస్త్రదానం చేశారు. పూర్వీకులకు మోక్షమార్గాన్ని ప్రసాదించాలంటూ గంగాదేవిని ప్రార్థించారు. కుంభమేళా ప్రాంగణంలో ప్రతిధ్వనించే కీర్తనలు, నదీ సంగమం వద్ద పవిత్ర పూజల మధ్య ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో లోకేష్ దంపతులు మమేకమయ్యారు. మహా కుంభమేళా ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదు.. ఇది భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వం. నమ్మకం, ఆచారాలు, ఆధ్యాత్మిక జ్ఞానంతో ముడిపడి ఉన్న శక్తిమంతమైన వేడుక. మానవత్వం, ఆధ్యాత్మికత మధ్య సంబంధాన్ని, లోతుగా నాటుకుపోయిన భారతజాతి విలువలను ప్రతిబింబిస్తుంది. పవిత్ర నదుల్లో ఆచరించే స్నానం, దానం, హృదయ పూర్వకమైన భక్తి మోక్ష మార్గాన్ని చూపిస్తాయని కోట్లాదిమంది నమ్మకం. కుంభమేళాలో స్నానాలు, పూజాధికాల అనంతరం లోకేష్ దంపతులు కాశీ విశ్వేశ్వరుని ఆలయాన్ని సందర్శించేందుకు వారణాసి బయలుదేరి వెళ్లారు.

# గుంటూరు జిల్లా రోడ్డు ప్రమాద ఘటనపై మృతులకు సంతాపం ప్రకటించిన మంత్రి దుర్గేష్

వెంటనే జిల్లా అధికారులతో మంత్రి దుర్గేష్ ఫోన్లో మాట్లాడి వివరాలు ఆరా తీశారు. అనంతరం జీజీహెచ్ లో క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. పొట్టకూటి కోసం కూలీ పనులకు వెళుతూ ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం తరపున ఆదుకుంటామన్నారు. ఈ సందర్భంగా మృతి చెందిన వ్యవసాయ కూలీల కుటుంబాలకు మంత్రి దుర్గేష్ తన ప్రగాఢ సానుభూతి తెలిపా

# జీబిఎస్ వ్యాధిపై ఎలాంటి ఆందోళన వద్దు..

రోగులకు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందించాలన్నారు. చికిత్స తీసుకోకుండానే చాలావరకు ఈ వ్యాధి తగ్గుతుందన్నారు. జీబిఎస్ వ్యాధి కాళ్లలో ప్రారంభమై పై వరకు వ్యాపిస్తుందన్నారు. పరిశుభ్రత విషయంలో ప్రజలు జాగత్తగా ఉండాలని మంత్రి పార్థసారధి సూచించారు. తిమ్మిర్లు, నడవలేని స్థితిలో ఉంటే ప్రభుత్వ ఆస్పత్రికి రావాలన్నారు. షుగర్ రోగులకు అవసరమైన ఇన్సులిన్ ఇంజక్షన్, హీమోఫిలియా రోగులకు అవసరమైన ఫ్యాక్టర్ ఇంజక్షన్ కూడా అన్ని ఆసుపత్రుల్లో అందుబాటులో పెట్టుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. గుండె జబ్బులతో ఇబ్బంది పడుతున్న వారికి అవసరమైన టేనెక్ట్ ప్లే ఇంజక్షన్లు విస్తృతంగా స్టాక్ ఉంచుకోవాలన్నారు. మామూలు మార్కెట్లో వీటి ధరలు అందరికీ అందుబాటులో ఉండవని ప్రాణాలు నిలబెట్టే ఈ ఇంజెక్షన్ల ను నిరుపేదలకు అందుబాటులో ఉంచడానికి అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాలన్నారు. జి బి ఎస్ కేసులు ఇతర జిల్లాల్లో నమోదవు తున్నందున దానికి సంబంధించి అవగాహన కూడా కల్పించాలని ఆయన సూచించారు.

# చిలుకూరు ఆలయం అర్చకుడు రంగరాజన్‌పై దాడి నిందితుడికి పోలీసు కస్టడీ

కస్టడీకి అనుమతించింది. నిందితుడిని ఏడు రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలని రాజేంద్ర నగర్ కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు మూడు రోజుల కస్టడీకి అనుమతించింది. పోలీసులు రేపటి నుండి మూడు రోజుల పాటు అతనిని కస్టడీకి తీసుకోనున్నారు. ఇటీవల, చిలుకూరు బాలాజీ ఆలయం అర్చకుడు రంగరాజన్‌పై వీరరాఘవరెడ్డి దాడి చేసినట్లు వార్తలు రావడం తెలుగు రాష్ట్రాలలో కలకలం రేపింది. రంగరాజన్‌పై దాడిని అన్ని రాజకీయ పార్టీలు ఖండించాయి. రంగరాజన్‌ను పలువురు రాజకీయ నాయకులు, వివిధ సంఘాల నేతలు కలిసి సంఘీభావం తెలిపారు

# జీబీఎస్ వ్యాధికి చికిత్స అన్ని ప్రధాన ఆస్పత్రుల్లో ఉంది: సత్యకుమార్

నమోదు అయ్యాయని వివరించారు. గుంటూరు, విశాఖ సహా ఆరు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎక్కువ సంఖ్యలో నమోదు కావడానికి ఇతర ప్రాంతాల నుంచి కేసులు రావడమే కారణమని అన్నారు. అక్కడకు రిఫరెన్స్?లు ఎక్కవ ఉండడంతో కేసులు నమోదు అవుతున్నాయని పేర్కొన్నారు. జీబీఎస్ బారిన పడిన వారికి సరపడా ఇమ్యూనో గోబిలిన్ ఇంజక్షన్?లు ఉన్నాయని మంత్రి స్పష్టం చేసారు. జీబీఎస్ భారిన పడ్డవారిలో 85 శాతం మంది చికిత్స లేకుండానే తగ్గిపోతుందని అన్నారు. ఈ వ్యాధికి సంభందించి చికిత్స అన్ని ప్రధాన ఆసుపత్రులలో ఉందని తెలిపారు. దీనికి సంభందించి రోజుకు 5 ఇంజక్షన్?లు లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని వెల్లడించారు. 5 రోజులు పాటు ఈ ఇంజక్షన్?లు ఇవ్వాల్సి ఉంటుందని మంత్రి సత్యకుమార్ తెలిపారు

# ప్రతి ప్రభుత్వ పథకం, కార్యక్రమంపై ప్రజల్లో సంతృప్తి కనిపించాలి

**పాలసీలో తప్పులు ఉంటే సరిదిద్దండి....అమలులో అలసత్వం ఉంటే బాధ్యులపై చర్యలు**

**ప్రజలే ఫస్ట్ అనే విధానం కోసం అన్ని వ్యవస్థలు పనిచేయాలి**

**పథకాల అమలుపై జిల్లాల వారీగా కూడా రేటింగ్**

**ప్రజలు, లబ్దిదారుల నుంచి నిరంతరం అభిప్రాయ సేకరణ...వారానికి నాలుగు శాఖలపై సమీక్ష**

**పర్సెప్షన్ ట్రాకింగ్ సమీక్షలో అధికారులకు స్పష్టం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

అమరావతి,



ప్రజలే ఫస్ట్ అనే విధానంతో ప్రభుత్వం పనిచేస్తుందని....దీనికి అనుగుణంగా అన్ని శాఖల్లో, అన్ని స్థాయిలో అధికారులు, ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమం అమల్లో ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం అవ్వాలని సిఎం అన్నారు. ఏదైనా పాలసీలోనో, అమలులోనో లోపాలు, తప్పులు ఉంటే సరిదిద్దాలని...అయితే వాటి అమలులో అలసత్వం, నిర్లక్ష్యం, అవినీతి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిఎం అధికారులకు సూచించారు. ఆయా శాఖల్లో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పనితీరు బాగుంటేనే అన్ని కార్యక్రమాల్లో ప్రజల నుంచి సానుకూల స్పందన వస్తుందని...అప్పుడే ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని సిఎం అన్నారు.

**లిమెక్కుబడి పనితీరుతో మార్పు రాదులి**

అనేక కష్టాలు, సవాళ్లను అధిగమించి సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేస్తున్నామని...వీటి ఫలితాలు రావాలంటే వాటి అమలు అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా ఉండాలని సిఎం అన్నారు. మొక్కుబడి పనితీరుతో మార్పు రాదని...గత ప్రభుత్వానికి తమ ప్రభుత్వానికి పాలనలో స్పష్టమైన వ్యత్యాసం కనిపించేలా...మార్పు వచ్చింది అనే అభిప్రాయం వ్యక్తం అయ్యేలా అన్ని వ్యవస్థలు పనిచేయాలని సిఎం సూచించారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని....సాధ్యమైనంత ఎక్కువ టెక్నాలజీ వాడాలని సిఎం సూచించారు. శాఖల పనితీరుపై నిరంతరంగా సర్వేల ద్వారా నివేదికలు తెప్పిస్తామని సిఎం అన్నారు. ప్రజలిచ్చే రేటింగ్ పై వారానికి నాలుగు విభాగాలపై సమీక్ష చేస్తున్న సిఎం....ఈ రోజు దీపం పథకం, రేషన్ బియ్యం పంపిణీ, ఆర్టీసి సర్వీసులు, చెత్త నుంచి కంపోస్ట్ తయారీ వంటి కార్యక్రమాలపై ప్రజా స్పందనపై సమీక్ష నిర్వహించారు. ఈ విభాగాల్లో లబ్ధిదారులు, ప్రజల నుంచి ఐవిఆర్ఎస్ ద్వారా, క్యూర్ కోడ్ ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా రివ్యూ చేశారు. ప్రతి ప్రభుత్వ శాఖలో పనితీరుపై పర్సెప్షన్ ట్రాకింగ్ చేస్తున్నామని... ప్రజల నుంచి నేరుగా వస్తున్న ఈ ఫీడ్ బ్యాక్ ను ప్రాతిపదికగా తీసుకుని పనితీరు మెరుగుపరుచుకోవాలని సిఎం అన్నారు.

**దీపం పథకం**

దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల డెలివరీ విషయంలో లబ్ధిదారుల నుంచి అక్కడక్కడా ఫిర్యాదులు రావడంపై సిఎం అధికారులను వివరణ కోరారు. ప్రభుత్వం ఉచితంగా సిలిండర్లు ఇస్తుంటే...వాటిని డెలివరీ చేసే సమయంలో డబ్బులు అడుగుతున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై యాక్షన్ తీసుకోవాలని సిఎం సూచించారు. సిలిండర్ల డెలివరీలో ఫిర్యాదులు వస్తే...ఆ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎక్కువ ఫిర్యాదులు వస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశించారు. సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లో డబ్బు అకౌంట్ లో జమ అయ్యిందా లేదా అనే విషయంలో ప్రజల నుంచి సమాచారం సేకరించగా... 48 గంటల్లో డబ్బు జమ అవ్వడం లేదు అని కొంత మంది ఫిర్యాదు చేశారు. దీనికి కారణాలు విశ్లేషించి...సాంకేతికంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని సిఎం ఆదేశించారు.

**ఆర్టీసీ సర్వీసులు**

ఆర్టీసీ సర్వీసులకు సంబంధించి సదరు బస్సు సమయానికి బయలుదేరిందా...నిర్ధేసించిన సమయానికి గమ్యానికి తీసుకువెళ్లారా..బస్ స్టాండ్ లో సదుపాయాలు ఎలా ఉన్నాయి అనే అంశాలపై ప్రయాణికుల నుంచి తీసుకున్న ఫీడ్ బ్యాక్ పై చర్చించారు. ఆర్టిసి బస్సుల సేవలపై ప్రయాణికుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడానికి ప్రతి బస్సులో క్యూ ఆర్ కోడ్ అందుబాటులో ఉంచాలని సిఎం తెలిపారు. బస్ స్టాండ్ లలో మౌళిక సదుపాయాలపై (తాగునీరు, టాయిలెట్లు, కుర్చీలు) ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేశారని నివేదిక చెప్పగా...దాన్ని సరిదిద్దాలని సిఎం సూచించారు. ఇప్పటికి 1100 బస్సుల్లో క్యూ ఆర్ కోడ్ పెట్టామని అధికారులు చెప్పగా....మొత్తం 11 వేల బస్సులతో పాటు బస్ స్టాప్ లు, బస్ స్టేషన్ లలో కూడా విరివిగా క్యూర్ ఆర్ కోడ్ ఉంచి...ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు తీసుకోవాలన్నారు. అలాగే బస్ స్టాండ్ లలో ఉండే క్యాంటీన్ లలో ఆహారం, ధరలు వంటి వాటిపైనా ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని...తద్వారా నాణ్యమైన సేవలు అందేలా చూడవచ్చని సిఎం అన్నారు.

**చెత్త నుంచి కంపోస్ట్ తయారీ**

పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో గ్రామాల్లో ఏర్పాటు చేసిన చెత్త నుంచి కంపోస్ట్ తయారీ కేంద్రాల పనితీరుపై ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. మీ గ్రామంలో కంపోస్ట్ తయారీ కేంద్రం ఉందా, పని చేస్తుందా...అది ఉపయోగపడుతుందా లేదా అనే ప్రశ్నలతో ఆయా గ్రామస్తుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. 5,859 గ్రామాల నుంచి ఈ మేరకు సమాచారం తీసుకున్నారు. ఈ కేంద్రాలు మరింత ఎఫెక్టివ్ గా పని చేయాలని ప్రజలు కోరుకుంటున్నట్లు సర్వే ద్వారా వెల్లడైంది. 2014-19 మధ్య కాలంలో చెత్త నుంచి కంపోస్ట్ తయారీ కేంద్రాలు ఏర్పాటు చేశామని...ఈ కార్యక్రమాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని...మళ్లీ అన్ని కేంద్రాలను వినియోగంలో తేవాలని సిఎం సూచించారు. దీనితో పాటు రేషన్ సరుకుల పంపిణీ పైనా ఫీడ్ బ్యాక్ ఆధారంగా సమీక్ష చేశారు. రేషన్ సరుకుల పంపిణీలో తీసుకోవాల్సిన దానికంటే ఎక్కువ ధర తీసుకుంటున్నారని అక్కడక్కడా లబ్దిదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అధికారులను సిఎం ప్రశ్నించారు. రేషన్ వ్యవహారంలో అవినీతి ఉండకూడదని స్పష్టం చేశారు. రేషన్ బియ్యం ఇంటింటికీ సరఫరా పై వస్తున్న ఫిర్యాదులపైనా లోతుగా విచారణ జరిపాలని సిఎం అధికారులను ఆదేశించారు.

**కేవలం చర్చలే కాదు...చర్యలు ఉండాలి!**

ప్రతివారం ఓ నాలుగు శాఖల్లో పథకాలు, కార్యక్రమాల అమలుపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని దానిపై సమీక్ష చేస్తానని సిఎం అధికారులకు తెలిపారు. ప్రతిశాఖ గాడిన పడాలని....సేవల్లో మార్పు కనిపించాలని సిఎం అన్నారు. ప్రజల నుంచి వస్తున్న ఫీడ్ బ్యాక్ పై కేవలం చర్చించడమే కాదని...పొరపాట్లు, తప్పులు జరిగిన చోట సరిదిద్దాలని, అవినీతికి, నిర్లక్ష్యానికి పాల్పడిన చోట చర్యలు తీసుకోవాలని సిఎం అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అయ్యిందని....గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి వ్యవస్థలో, విభాగంలో మార్పు కనిపించాలని సిఎం స్పష్టం చేశారు. ఆయా పథకాలు, కార్యక్రమాల అమలు విషయంలో జిల్లాల వారీగా కూడా ర్యాంకులు ఇస్తామని...వెనకబడి ఉన్న జిల్లాల కలెక్టర్లు దీనికి అనుగుణంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.




## శ్రీశ్రీశ్రీ రామచంద్రమ్మ అమ్మవారి జాతరకు ఏర్పాట్లు.

పరవాడ ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

మండలం లోని వాడచీపురపల్లి ప్రజల ఆరాధ్య దేవత శ్రీరామచంద్రమ్మ అమ్మవారి జాతర ఈ నెల 18వ తేదీన ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు





పూర్తిచేసినట్లు ఉత్సవ కమిటీ ఛైర్మన్ ,మ్మాజీ ఎంపిపి మాసవరపు అప్పలనాయుడుతెలిపారు. సోమవారం ఆయన స్వగృహం లో పబ్లిక్ రూల్ ప్రతినిది తో మాట్లాడుతూ ఈ జాతరను ప్రతి ఏడాదిలాగానే ఈసారీ ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లా నుండి వివిద రాజకీయనాయుకులు తోపాటు పలువురు ప్రముఖులకు విచ్చేయనున్నట్లు వివరించారు. జాతర లో బాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాట్లు చేసినట్లుతెలిపారు,ఈ ఏడాది విద్యుత్ సెట్టింగ్ లు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని ,బారీ గా బాణసంచా పేలుస్తామని తెలిపారు,జాతరకు జిల్లా నలుమూలలనుండి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎర్పాట్లు చేసినట్లు చైర్మన్ అప్పల నాయుడు తెలిపారు

## విశాఖ ఆర్డీవో శ్రీలేఖ పై అనకాపల్లిలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాలు నిరసన



అనకాపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

విశాఖ ఆర్డీవో శ్రీలేఖపై అనకాపల్లిలోనే ప్రజాసంఘాలు మరియు అఖిలపక్ష నాయకులు మండిపడ్డారు.అనకాపల్లి జిల్లా సిపిఎం కార్యాలయంలో లీడర్ పత్రిక సంపాదకులు వి రమణమూర్తి పై విశాఖ ఆర్డీవో శ్రీలేఖ లీగల్ నోటీసులు ఇవ్వడంపై అనకాపల్లిలో ప్రజా సంఘాలు మరియు అఖిలపక్ష నాయకులు ఖండించారు. ఆర్డీవో శ్రీలేఖ తక్షణమే నోటీసులను ఉ



పసంహరించుకోవాలని లేదంటే ప్రజా సంఘాలు ఉద్యమం చేపడతామని ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. నిజాలు నిర్భయంగా రాసే మీడియాపై ఆర్డీవో శ్రీలేఖ తనకున్న అధికారాన్ని దుర్వినియోగం చేసి అనధికారికంగా లీగల్ నోటీసులు ఇవ్వడం పై అనకాపల్లిలోని ప్రజాసంఘాలు మరియు అఖిలపక్ష నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. దళితుల భూములపై పోరాడుతున్న లీడర్ పత్రిక ఎడిటర్ రమణమూర్తి పై నోటీసులు ఇవ్వడాన్ని వీరు తీవ్రంగా ఖండించారు ఆర్డీవో శ్రీలేఖ వాస్తవాలను తెలుసుకుని ప్రవర్తిస్తే బాగుంటుందని తక్షణమే ఆ నోటీసులు వెనక్కి తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకరరావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వెల్లారి పైడారావ్,అమాద్మీ పార్టీ నాయకులు కొణతాల హరినాథ్, ప్రజా సంఘాల నాయకులు బొడ్డేడ అప్పారావు, సిపిఐ పార్టీ జిల్లా అసిస్టెంట్ సెక్రటరీ దొరబాబు, సూది కొండల మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూనలో కూటమి ప్రభుత్వం వైఫల్యం

### ప్రజల భాగస్వామ్యం లేకుండా గంజాయి నిర్మూలన అసాధ్యం

మాడుగుల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

గంజాయి నిర్మూలనలో కూటమి ప్రభుత్వం వైఫల్యం ప్రజలు బాగస్వామ్యం లేకుండా గంజాయి నిర్మూలించడం అసాధ్యమని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న పేర్కొన్నారు.సోమవారం అయిన ఓ ప్రకటన విడుదల చేసారు. అనంతరం అయిన మాట్లాడారు. విశాఖ సెంట్రల్ జైలు కెపాసిటీ సుమారుగా 1300 మంది కాగా, అక్కడ 2000 మంది. ఖైదీలు ఉన్నారు. అందులో 1200 మంది పైబడి గంజాయి కేసుల్లో అరెస్టుయిన అమాయక గిరిజనులే.ఉన్నారు దీనిని బట్టే గంజాయిని ఏ స్థాయిలో పండించి ఇతర ప్రాంతాలకు రవాణా. చేస్తున్నారో అర్ధమౌ తుంది.ఈకాలంలో ఆంధ్ర రాష్ట్రంలో గంజాయి అంశం ప్రధాన ఎజెండాగా ముందు కొచ్చింది.ఆదివారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి గంజాయి పై ఉక్కు పాదం మోపు తామని ప్రకటించారు కాని ఇది అమలుకు నోచుకోవడం లేదు ఎన్నికల అనంతరం గంజాయి మీద యుద్ధం పేరుతో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక ప్రకటించింది. ఏజెన్సీలో పెద్ద ఎత్తున గంజాయి తోటలు నరికి కుప్పలు వేసి తగల.బెట్టి నట్లు ప్రచారం చేసారు, తరువాత ఆ విషయాన్నే విస్మరించారు నేటి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రణాళికను పక్కాగా అమలు చేసి గంజాయిని నియంత్రించే విధంగా కార్యాచరణ ఉండాలి.మాదక ద్రవ్యాల మత్తుకు యువత బానిస అవుతోంది. దీనిని నిర్మూ లించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే.స్వయానా కేంద్ర హోం మంత్రి అమిత్ షా 2022 డిసెంబర్లో ఇదే విషయాన్ని ప్రకటించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే ఏకోన్ముఖంగా మాదక ద్రవ్యాలను నియంత్రించడంలో చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదు దానికి కావాల్సిన ప్రణాళికను సిద్ధం చేసి ప్రజలను భాగస్వామ్యం చేయడం ద్వారా నియంత్రణ చేయవచ్చు డ్రగ్స్ మాఫియాపై ఉ క్కుపాదం మోపాలి.మాదక ద్రవ్యాల ముఠాలు అంతర్ రాష్ట్రాలకు సంబంధించినవి. పాలకుల ఉదాసీనత కారణంగా అవి తమ పనులను యథేచ్ఛగా చేసుకు పోతున్నాయి.కట్టడి చేయాల్సిన ప్రభుత్వ యంత్రాంగం వ్యవహరించక పోవడంతో వాటి వ్యాపార సామ్రాజ్య విస్తరణకు అడ్డు అదుపు లేకుండా పోతున్నది. గంజాయి పంటను ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దు ప్రాంతంలో పండిస్తున్నారు. అంతర్ రాష్ట్ర గంజాయి ముఠాలు విత్తనాల సప్లయి, పెట్టు బడులు, వ్యాపారానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నాయి. పాలకులు చిత్త శుద్ధితో, గిరిజన ప్రజల భాగస్వామ్యంతోనే గంజాయిని అరికట్టడం సాధ్యమౌతుంది. గంజాయి సమస్య సామాజిక సమస్య. దీని మూలంగా అమాయక గిరిజనులు తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసు కుంటున్నారు. ప్రశాంత మైన ఏజెన్సీ ప్రాంతంలో ఎందుకు

గంజాయి వైపు వెళ్తున్నారు? ఒక వైపున గిరిజన ప్రాంతంలో పండిస్తున్న కాఫీ పంటను జాతీయ,అంతర్జాతీయ సంస్థలు కీర్తిస్తున్నాయి.మరొకవైపు ప్రకృతి వ్యవసాయానికి ఈప్రాంతం కేంద్ర బిందువుగా వుండేది. ఇక్కడ మిరియాలు, పసుపు, అపరాలు,వలెసలు వంటివి పండించుకొని జీవించేవారు. అలాంటి ప్రశాంతమైన ప్రాంతంలో అమాయక గిరిజనులు సాగు చేస్తున్న గంజాయి వైపు ఎందుకు వెళ్తున్నారో కారణాలు విశ్లేషించాలి.ఏజెన్సీలో ప్రతి ఏడాది గంజాయి సాగు విస్తీర్ణం పెరుగుతున్నది. సుమారు 20 వేల ఎకరాలలో గంజాయి సాగు అవుతున్నదని అధికారులు చెబుతున్నారు. తక్కువ శ్రమతో ఎక్కువ డబ్బులు సంపా దించ వచ్చన్న ఆశ చూపి అటు వైపు మళ్ళించడం జరుగు తున్నది.వేల ఎకరాల సాగుకు పెట్టుబడులు ఎక్కడి నుండి వస్తున్నాయన్నది పెద్ద ప్రశ్న గంజాయి పౌడర్, లిక్విడ్, చాక్లెట్ రూపంలో అమ్ముడవుతున్నది.గంజాయిని గిరిజనుల దగ్గర తక్కువ ధరలకు కొనుగోలు చేసి వ్యాపారులు కోట్లాది రూపాయల లాభాలు ఆర్జిస్తున్నారు. గంజాయి అమ్మకాల్లో గిరిజన యువతను ఉపయోగించుకుంటున్నారు. డబ్బుకు ఆశపడి నిరుద్యోగ యువత పోలీసులకు అడ్డంగా దొరికి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.పోర్టు,రైల్వే, బస్సు, కారు, మోటారు బైక్ల మీద రవాణా అవుతున్నాయి. పుట్టిన రోజు వేడుకల నుండి పబ్బుల వరకు ఈ మహమ్మారి విస్తరించింది. చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు దీనికి బానిసల వుతున్నారు. వీటిని రవాణా చేసే విలాసవంతమైన వాహనాల నుండి సాధారణ వాహనాల వరకు సీజ్ చేయడంతో అవి పోలీస్ స్టేషన్లులో మగ్గుతున్నాయి. చివరికి అంతర్ రాష్ట్ర ముఠాల మధ్య తుపాకీ కాల్పులు జరిగిన ఉదంతాలు కూడా ఉన్నాయి.దాదాపు 35 వేల కోట్ల రూపాయల వ్యాపారం జరుగుంతోందని అంచనా, ఎకరాకు 4000 మొక్కలు వేస్తే 1000 కిలో గంజాయి వస్తోంది.

రూ. 5 లక్షల పెట్టుబడి పెడితే రూ.50 లక్షలు వరకు లాభాలు వస్తున్నాయని అధ్యయనాలు



చెబుతున్నాయి.1961లో నార్కోటిక్ డ్రగ్స్ పై జరిగిన నమావేశంలో భారత ప్రభుత్వం కూడా గంజాయి పంట సాగును కూడా ఒక నేరంగా చూడాలని పేర్కొంది. అందులో భాగంగానే 1985 లో హెరాయిన్, కొకైన్, గంజాయి పంటలను మాదక ద్రవ్య నియంత్రణ చట్టం పరిధి లోకి (ఎన్ఎపిఎస్) తీసుకొచ్చారు. ఉ త్పత్తి, రవాణా, అమ్మకం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. ఇందులో సెక్షన్ 20 ప్రకారం అక్రమంగా సాగు చేస్తే 10 సంవత్సరాలు కఠిన కారగార శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా చెల్లించాలి. ఈమాదక ద్రవ్యాల నియంత్రణ చట్టం సాధారణ గిరిజనులకు తెలియక పోవడంతో ఆచట్టంలో అనేక సెక్షన్లను ఉపయోగించి అమాయక గిరిజనులు జైలు పాలౌతున్నారు. డబ్బు ఉన్న బడా బాబులు మాత్రం హైకోర్టుకి వెళ్ళి బెయిల్ తీసుకొని దర్జాగా తిరుగుతున్నారు.ఇదే వ్యాపారులో స్థిర పడి విస్తరి స్తున్నవారు కూడా ఉన్నారు. దేశంలో ఒక్క ఉత్తరాఖండ్లో మాత్రమే గంజాయిని ప్రభుత్వ షరతులతో సాగు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్, జమ్ము కాశ్మీర్, మణిపూర్ రాష్ట్రాల్లో పరిశోధన అవసరాల కోసం స్వల్ప విస్తీర్ణంలో గంజాయి సాగుకు అను మతులున్నాయి. ఏ అనుమతులు లేని ఆంధ్ర రాష్ట్రంలో విచ్చలవిడిగా సాగు జరుగుతు స్నదంటే వ్యాపారులు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ యంత్రాంగం మద్దతుతోనే సాధ్యమని ప్రజల్లో గట్టి నమ్మకం. ఇది ఒక్క రోజులో అయింది కాదు.సంవత్సరాల తరబడి ప్రభుత్వాలు ఉదాసీనంగా వుండం వలన వేలాది ఎకరాలకు గంజాయి విస్తరించింది. ప్రజలకు అవగాహన కల్పించి స్వచ్ఛం దంగా గంజాయి సాగుని అరికట్టాలి.సమగ్ర దృక్పథంతో ప్రజల సంపూర్ణ భాగ స్వామ్యం తోనే గంజాయి సాగు నియంత్రణ సాధ్యం. ప్రభుత్వం గతంలో ప్రకటించిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలి. గంజాయి పంటలు లేకుండా చేయాలంటే ప్రభుత్వం ప్రకటించిన కార్యాచరణలో అమాయక గిరిజనులను సంపూర్ణ భాగస్వాములను చేయాలి. గంజాయి పండిస్తున్న చోట ప్రత్యామ్నాయ వంటల వైపు ప్రజలను మళ్లించాలి. సాగుకు కావాల్సిన విత్తనాలు ఇవ్వాలి. పంటలకు నీరు అందించాలి. పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి మార్కెట్ సౌకర్యం కల్పించాలి. ఇవి జరగాలంటే ముందుగా ప్రభుత్వ విధానాలలో మార్పు రావాలి,దీంతో పాటు గ్రామ స్థాయిలో వ్యవసాయ, హార్టీ కల్చర్, సెరికల్చర్ వంటి శాఖల న్నింటిని అనుసంధానం చేయాలి. యువతకు ఉపాధి మార్గాలు కల్పించాలి. ప్రత్యేకంగా స్కిల్ డవలాప్ మేంటు సంస్థలు పెట్టాలి దీనిని ప్రత్యేక సామాజిక అంశంగా తీసుకొని చిత్త.శుద్ధితో వ్యవహరిస్తే పరిష్కార మార్గాలు లభిస్తాయి దీనికి తోడు ప్రజలు బాగస్వమ్య చేయడం ద్వారానే ఇది సాద్యమౌతుంది ఆ దిశగా ప్రభుత్వ ఆలోచన చేయాలి,అలాకాకుండా గంజాయి పై ఉక్క పాదం మోపుతామని పాలకులు చేప్పడంలో అర్థం కాలేదని గంజాయి నిర్మూలించడం ప్రభుత్వ పూర్తిగా వైఫల్యం చేందిందని వెంకన్న స్పష్టం చేశారు.

## నాతవరం మండలంలో పర్యటించిన కలెక్టర్ విజయ్ కృష్ణన్

అనకాపల్లి( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ సోమవారం నాతవరం మండలంలో పర్యటించారు. నాతవరం మండలం గాంధీ నగరం దగ్గర పత్యేక పారిశ్రామిక వాడ (%బాజ్జు%) ఏర్పాటు కు అనువైన భూమిని పరిశీలించారు. అందుబాటులో గల భూమి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గిరిజన ప్రాంతంలోగల సరుగుడు దగ్గర గల కోత్త దద్దుగుల గ్రామం సందర్శించారు. గ్రామంలో పరిస్థితులను గూర్చి, మౌలిక సదుపాయాలు గూర్చి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వారి యొక్క జీవన విధానం, ప్రజల యొక్క ఆదాయ వనరులు గూర్చి జిల్లా కలెక్టరు వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీరు సదుపాయం, పాఠశాల, అంగన్వాడీ సెంటరు మొదలైన వసతులు గూర్చి, వారి సమస్యలు గూర్చి స్వయంగా వాకబు చేసారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రామానికి ఉపాధిహామీ పథకం క్రింద వేసిన రోడ్డు పాడయిందని గర్భిణీలు, అత్యవసర సమయంలో





యిబ్బందులు పడుతున్నామని తెలిపారు. అదేవిధంగా సెల్ ఫోను సిగ్నల్ లేక పలు పనులు నిమిత్తం కొండ దిగువకు రావలసివస్తుందని కావున, గ్రామానికి రోడ్డు, సెల్ టవరు ఏర్పాటుచేయాలని గ్రామస్తులు కోరారు. తాము సాగు చేసుకుంటున్నపోడు భూములకు పట్టాలు యిప్పించాలని కోరారు. అనంతరం రీసర్వే పనులను జిల్లా కలెక్టరు పరిశీలించి, అక్కడున్న గ్యాప్ ఏరియాను సర్వే చేసి త్వరగా సర్వే రిపోర్ట్ ఇవ్వాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో నర్సీపట్నం రెవిన్యూ డివిజినల్ అధికారి వి.వి.రమణ, నాతవరం తాహసిల్దార్ వేణుగోపాల్, నాతవరం ఎస్ఐ భీమరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కశింకోట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా





కశింకోట ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
కశింకోట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి, వాటి పురోగతిపై అధికారులను సూచనలు చేశారు. సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఎస్పీ గారు పేర్కొన్నారు. గంజాయి అక్రమ రవాణాను నియంత్రించేందుకు, తాళ్లపాలెం జంక్షన్ లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ఇతర రవాణా మార్గాల్లో ఆకస్మిక తనిఖీలు (డైనమిక్ చెకింగ్) నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేందుకు, ప్రధాన కూడళ్ల వద్ద మరియు ఇతర కీలక ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలను ప్రజల సహకారంతో ఏర్పాటు చేయాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిపై ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. రౌడీ షీటర్లు మరియు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. దొంగతనాలు మరియు ఇతర నేరాలను అరికట్టేందుకు రాత్రి పగలు గస్తీని మరింత పటిష్టంగా నిర్వహించాలని ఆదేశించారు. స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో తరచూ సందర్శించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కశింకోట ఇన్‌స్పెక్టర్ ఏ.స్వామి నాయుడు, ఎస్సై మనోజ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గుండెపోటుతో బిజెపి నేత మృతి పలువురు బిజెపి నాయకుల సంతాపం..

బి.కొత్తకోట ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
బి. కొత్తకోట మండలం బిజెపి సీనియర్ కార్యకర్త రవికుమార్ గుండెపోటుతో సోమవారం ఉదయం మూడు గంటల సమయంలో మరణించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని బిజెపి రాజంపేట పార్లమెంటు జిల్లా కార్యకర్తలు అందరూ తమ సంతాపాన్ని తెలియజేశారు. బి కొత్తకోట మండలమూలోని బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తల తరుపున స్వర్గస్తులైన రవికుమార్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోరంట్ల రమేష్. మండల అధ్యక్షులు మేడా ముకుంద. మరియు సీనియర్ నాయకులు శీలం రంగారెడ్డి. మురళి లు పాల్గొన్నారు



# ఆత్రేయపురం పూతరేకులు తయారీ కేంద్రాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు

## దాడుల్లో 160 కేజీల నకిలీ నెయ్యి స్వాధీనం

ఆత్రేయపురం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం పూతరేకుల తయారీ కేంద్రాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 160 కేజీల నకిలీ నెయ్యిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పూతరేకులు తయారీలో కొద్దికాలంగా నకిలీ నెయ్యి ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు రావడంతో అధికారులు దాడులు నిర్వహించారు. కొన్ని షాపుల్లో దాడులు జరుగుతున్న విషయం తెలుసుకొని మరికొన్ని షాపుల యజమానులు తమ షాపులను మూసివేశారు.



# రీ సర్వే పనులను వేగవంతం చేయాలి:జాయింట్ కలెక్టర్ జాహ్నవి

అనకాపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)







రీసర్వే పనులను వేగవంతం చేయాలని జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జాయింటు కలెక్టరు కశింకోట మండలంలో పర్యటించారు. తీడ గ్రామంలో జరుగుతున్న రీసర్వే పనులను పరిశీలించారు. రీసర్వేలో ఎటువంటి పొరపాట్లు జరుగకుండా, జాగ్రత్తగా చేయాలని తెలిపారు. సర్వే పనులు వేగవంతం చేయాలని, అదనపు సిబ్బందిని నియమించాలని తెలిపారు. అనంతరం పౌర సరఫరాల సంస్థకు చెందిన మండల స్టాకు పాయింటును పరిశీలించి, స్టాకును తనిఖీ చేసారు. గొడౌను, గొడౌను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ, జిల్లా మేనేజరు పి. జయంతి, సర్వే ఎ.డి. గోపాల్ రాజా, తహశీల్దారు ఎ. శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మటన్, చేపలు అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు -ఆర్డీవో శ్రీకర్

కొత్తపేట : ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
జిల్లాలో ఎక్కడ బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదని ఆర్డీవో శ్రీకర్ అన్నారు. కొత్తపేట ఆర్డీవో ఆఫీసులో డివిజన్ పరిధిలో పశు సంవర్ధక శాఖ అధికారులు, కోళ్ల పెంపకం దారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందకుండా పశుసంవర్ధక శాఖ తీసుకుంటున్న చర్యల గురించి అధికారులు ఆయనకు వివరించారు. ప్రస్తుతం బర్డ్ ఫ్లూ జిల్లాలో ఎక్కడా లేదని ముందస్తు చర్యలలో భాగంగా రాపిడ్ రెస్పాన్స్ టీమ్ లు ఏర్పాటు చేసి కోళ్ల ఫాంలలో ఏమైనా కోళ్ళ మరణాలు సంభవిస్తున్నాయా లేదా అని ప్రతిరోజు ఆరా తీస్తున్నామని పశుసంవర్ధక శాఖ అధికారులు తెలిపారు. కోళ్ల పెంపకందారులు అందరూ కోళ్ల ఫాంలలోకి ఇతరులను అనుమతించవద్దని, కోళ్ల ఫారంలు పరిశుభ్రముగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రస్తుతం మన జిల్లాల్లో బర్డ్ ఫ్లూ లేదని ప్రజలు ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వండిన మాంసము, గుడ్లు తినడం వల్ల వ్యాధి రాదని చెప్పారు. దీనిని ఆసరాగా తీసుకొని గొర్రె, మేక మాంసం, చేపలను అధిక ధరలకు అమ్మిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు సి హెచ్.వెంకట నారాయణ, పశుసంవర్ధక శాఖ వైద్యులు యస్. ఉమా మహేశ్వర రెడ్డి, అనిత, ఎల్.

# జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మినిస్టీరియల్ సిబ్బందితో సమీక్ష సమావేశం

అనకాపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మినిస్టీరియల్ సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీసు కార్యాలయం సంబంధించిన విభాగాల వారీగా (సెక్షన్ వైస్) సమీక్ష చేపట్టి, ఉద్యోగుల పనితీరు, సేవల నిర్వహణ, అలాగే విభాగాల పనితీరును సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించి పలు కీలక అంశాలను చర్చించారు. పోలీసు సిబ్బంది అభివృద్ధి, వృత్తి పరమైన శిక్షణ, సంక్షేమ పథకాలు, అలాగే వారి సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఉద్యోగుల్లో స్ఫూర్తిని పెంచేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా, పోలీస్ సిబ్బందికి మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు తగిన మార్గదర్శకాలను ఇచ్చారు. నూతన విధానాలు, సాంకేతికత వినియోగం, మరియు కార్యాలయం ను మరింత సమర్థంగా మార్చే విధంగా పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. జిల్లా పోలీస్ సిబ్బందికి మెరుగైన సేవలు అందించేందుకు అంకితభావంతో పనిచేయాలని




ఎస్పీ గారు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ శ్రీ ఎం.దేవప్రసాద్, ఏ.వో ఏ.రామ్ కుమార్, సెక్షన్ సూపరింటెండెంట్ లు కె.వి.వరలక్ష్మి, పి.శేషు, ఎన్.వి.గిరిబాబు మరియు మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తులను గెలిపిద్దాం

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి

కొత్తపేట ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ఎన్ డి ఏ కూటమి బలపరిచినహొహొపట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని పాలూరి సత్యానందం పట్టబద్రులను కోరారు. ఈనెల 27 న జరగబోయే ఎన్నికలలో పట్టబద్రులు వరుస నెంబర్లలో పేరాబత్తుల రాజశేఖర్ ఎదురుగా ఉన్న గడిలో 1 నెంబరు వ్రాసి. మొదటి ప్రధాన్యత 1 సంఖ్య ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఉ భయగోదావరి జిల్లాల పట్టబద్రులను పాలూరి
కోరారు. ఈసంధర్భంగాహొహొపాలూరి మాట్లాడుతూ ఏడు నెలల కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారని రాబోయే రోజుల్లో ఆంద్రప్రదేశ్‌హొహొఅభివృద్ధిహొహొదృష్టిలో పెట్టుకొని మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని పాలూరి కోరారు



# అనకాపల్లి పట్టణంలో ఎన్టీఆర్ ఆసుపత్రి సమీపంలో ఉన్న సఖి వన్ స్టాప్ సెంటర్ సందర్శించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్

## అతివలకు అండగా సఖి వన్ స్టాప్ సెంటర్

**బాధిత మహిళలు "సఖి వన్ స్టాప్ సెంటర్" సహాయం పొందేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 181:జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**

అనకాపల్లి పబ్లిక్ రూల్:( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

అతివలకు అండగా "సఖి వన్ స్టాప్ సెంటర్" ఉంటుందని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ తెలిపారు. అనకాపల్లి పట్టణంలో ఎన్టీఆర్ ఆసుపత్రి సమీపంలో ఉన్న సఖి వన్ స్టాప్ సెంటర్ ను జిల్లా ఎస్పీ సందర్శించారు.






లైంగిక వేధింపులు, గృహ హింస, బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, మహిళల అక్రమ రవాణా, సోషల్ వెబ్సైట్ల ద్వారా జరిపే నేరాలు, ఇంటి నుంచి గెంటేయడం, పనిచేసే ప్రదేశంలో మహిళలపై వేధింపులు, తల్లిదండ్రుల నిర్లక్ష్యం తదితర ఫిర్యాదులపై మహిళలు నిర్భయంగా 181కు కాల్ చెయ్యవచ్చునని ఎస్పీ తెలిపారు. ఫిర్యాదు తీవ్రతను బట్టి సఖీ కేంద్రంలో సైకో సోషల్ కౌన్సెలింగ్, లీగల్ కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు.

అవసరం అయితే పోలీసుల సహాయం కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. అతివల సమస్యల సత్వర పరిష్కారానికి, రక్షణ కల్పించేందుకు "సఖి వన్ స్టాప్ సెంటర్'' ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఇందులో పోలీసు, వైద్య, న్యాయ, మహిళా శిశు సంక్షేమ విభాగాలకు చెందిన సిబ్బంది ఉంటారన్నారు. మహిళలకు ఎటువంటి సహాయం కావాలన్నా సంప్రదించవచ్చునన్నారు. మహిళల ఒంటరిగా ఉండి ఆశ్రయం కావలసి వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 181కు కాల్ చేసి సంప్రదిస్తే తక్షణం "సఖి వన్ స్టాప్ సెంటర్'' లో ఆశ్రయం కల్పిస్తారన్నారు. 5 నుంచి 10 రోజుల వరకు ఆశ్రయం కల్పించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు లోపు మరియు 18 సంవత్సరాలు దాటిన వారు ఎవరైనా సంప్రదించవచ్చునన్నారు. వారికి ఐదు నుండి పది రోజులు పాటు ఆశ్రయం కల్పించడంతోపాటు భోజనం ఇతర వసతులు కల్పించడం జరుగుతుందన్నారు.

సహాయం కొరకు వచ్చిన బాధిత మహిళలు ఉండేందు ఏర్పాటు చేసిన గదులు, వంటగది, కౌన్సిలింగ్ రూమ్, మెడికల్ చెకప్ రూమ్, స్టాఫ్ రూమ్ లను ఎస్పీ తనిఖీ చేసినారు. రికార్డు లను పరిశీలించి సిబ్బంది నిర్వహిస్తున్న విధులను గురించి అడిగి తెలుసుకున్నారు. సహాయం కోసం వచ్చిన బాధిత మహిళల సమస్యలు పరిష్కరిస్తున్న విధానం గురించి సిబ్బందిని ప్రశ్నించారు. "సఖి వన్ స్టాప్ సెంటర్" గురించి ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. బాధిత మహిళల ఆశ్రయం కోసం, వారి సమస్య పరిస్కారం కోసం "సఖి వన్ స్టాప్ సెంటర్" ఆశ్రయించినప్పుడు వారి సమస్య తెలుసుకొని వాటిని పరిష్కరించుటకు వ్యవహరించవలసిన విధివిధానాల గురించి సిబ్బందికి పలు సూచనలు చేసినారు. సహృదయభావనతో వ్యవహరిస్తూ బాధిత మహిళలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కరానికి కృషిచెయ్యాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్సైలు యమునా, ఈశ్వరరావు,"సఖి వన్ స్టాప్ సెంటర్" అడ్మినిస్ట్రేటర్ ఎం.వి.మంజులవాణి, నోడల్ ఆఫీసర్ ఎల్.సుజాత, సూపరింటెండెంట్ పద్మ కళ, సీనియర్ అసిస్టెంట్ మోహిఉద్దీన్ మరియు వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# అంగన్వాడీలు సమస్యలు పరిష్కారం చేయాలి

## సిఐటియు డిమాండ్...

మాడుగుల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

మాడుగుల మండలంలో అంగన్వాడీ యూనియన్ పిలుపులో భాగంగా సోమవారం జీతాలు పెంచి ఇవ్వాలని మినీ సెంటర్లు మెయిన్ సెంటర్లుగా మార్చాలని అంగన్వాడి ప్రాజెక్టు వద్ద ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేశారు. అనంతరం అంగన్వాడి ప్రాజెక్టు అధికారిణి సి.డి. పి.ఓ శ్రీదేవికి వినత పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు యూనియన్. సెక్రెటరీ జానకీ. యూనియన్ ప్రెసిడెంట్. ఆర్. రామలక్ష్మి . ఎన్.కొండాజి. బి.భాగ్యలక్ష్మి. మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీలు చేసిన సుదీర్ఘ పోరాటానికి నేటి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ డిమాండ్ చేశారు. గత వైసిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పాదయాత్ర సందర్భంలో అంగన్వాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, అమలు చేయకపోవడంతో 42 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు చారిత్రాత్మకమైన పోరాటం చేపట్టారని, సుదీర్ఘ పోరాట సందర్భంలో జూలైలో వేతనాలు పెంచుతామని అలాగే మరో పదకొండు రకాల డిమాండ్లను పరిష్కరిస్తామని మినిట్స్ కాపీ ఆధారంగా హామీ ఇచ్చారని తెలిపారు. టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం మినిట్స్ కాపీ హామీలు అమలు చేయాలని కోరుతూ అనేక దఫాలుగా మంత్రుల నుండి ముఖ్యమంత్రి వరకు విన్నవించుకున్నామని, కాని నేటికీ ఏ ఒక్క సమస్యను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడం అన్యాయమని మండిపడ్డారు.ధరల విపరీతంగా పెరుగుతున్నప్పటికీ 2019 నుండి ఈనాటి వరకు అంగన్వాడి కార్మికుల జీతాలు పెరగలేదని కానీ వారిపై ప్రభుత్వ అనేక రకాలుగా యాప్ల పేర్లతో, నూతన విధానాలతో పని భారాలు పెంచుతుందే తప్ప ఆర్థిక కష్టాలు మాత్రం గుర్తించడంలో ప్రభుత్వ పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. సుప్రీంకోర్టు అంగన్వాడీలు




గ్రాడ్యుయేట్లకు అర్హులేనని 2022 లోనే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, ఆ తీర్పు అనుగుణంగా చంద్రబాబు ప్రభుత్వం మేనిఫెస్టోలో అంగన్వాడీలకు గ్రాడ్యుట్ అమలు చేస్తామని హామీ ఇచ్చి నేటి వరకు పూర్తిగా విస్మరించారని అన్నారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని ప్రభుత్వ సర్వేలు నివేదికలు అందిస్తున్న ప్రభుత్వం మాత్రం జీవోను విడుదల చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్న ప్రభుత్వం 7వేల రూపాయలు వేతనం వస్తున్న అంగన్వాడీలకు ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. ఒకవైపు సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అందివ్వాలని అనేక సర్కిల్ లో ఉన్నప్పటికీ ప్రభుత్వం మోసం చేస్తుందని, అంగన్వాడి మరణనంతరం దహన కార్యక్రమాలకు 20 వేల రూపాయలు ఇవ్వాలని మినిట్స్ కాపీలో ఉన్నప్పటికీ, దానిని అమలు చేస్తున్నట్టు ప్రభుత్వం చెప్పుకోవడం తప్ప కేవలం 15 వేల రూపాయలు మాత్రమే అందివ్వడం దుర్మార్గమని, పేదలకు ఇచ్చే పరిహారంలో కూడా ఐదు వేల రూపాయలు తగ్గించి ఇవ్వడం ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గపు చర్యని అలాగే పెండింగ్లో ఉన్న సెంటర్ బిల్లులు, టిఏ బిల్లులు, కావెంట్, ఈవెంట్ బిల్లులు రెండు సంవత్సరాల నుంచి లేకుండా నిలిచిపోయాయని వెంటనే విడుదల చేయాలని అదే విధంగా రానున్న బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడి సమస్యలపై చర్చించాలని, అంగన్వాడి జీతాలు పెంచాలని , మినీలకు జీవోలు విడుదల చేయాలి, హెల్పర్ల ప్రమోషన్లలో రాజకీయ జోక్యం అరికట్టాలని, సంక్షేమ పథకాలు, గ్రాడ్యుయేట్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు. ఇరట.నరసింహమూర్తి. ఆర్.దేముడునాయుడు.కెభవాని పాల్గొన్నారు




# మహాకుంభమేళాలో కుటుంబ సమేతంగా పుణ్య స్నానమాచరించిన రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్

ఢిల్లీ ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**


:ప్రయాగ్ రాజ్ లోని మహాకుంభమేళాలో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ కుటుంబ సమేతంగా మహాకుంభాభిషేకం షాహి స్నానఘట్టంలో పవిత్ర స్నానం ఆచరించారు.కుంభమేళా ప్రాంగణంలో ప్రతిధ్వనించే కీర్తనలు, నదీ సంగమం వద్ద పవిత్ర పూజల మధ్య ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో సి.ఎం రమేష్ శ్రీ దేవి దంపతులు మమేకమయ్యారు. ఈ సందర్భంగా సి.ఎం రమేష్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు అని నిన్నటి ఒక్కరోజేలోనే సాయంత్రం 6 గంటల వరకు 1.36 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించారు అని మహా కుంభమేళా ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదు అని ఇది భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వం అని నమ్మకం, ఆచారాలు, ఆధ్యాత్మిక జ్ఞానంతో ముడిపడి ఉన్న శక్తిమంతమైన వేడుక పేర్కొన్నారు.మానవత్వం, ఆధ్యాత్మికత మధ్య సంబంధాన్ని, లోతుగా నాటుకుపోయిన భారతజాతి విలువలను ప్రతిబింబిస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు మొత్తం 52.83 కోట్ల మంది భక్తులు కుంభమేళాలో పవిత్ర స్నానం ఆచరించినట్లు మరియు వివిధ దేశాల నుంచి మహా కుంభమేళాకు భారీ ఎత్తున తరలివచ్చారు అని పేర్కొన్నారు.త్రివేణీ సంగమంలో సి.ఎం రమేష్ గారి కుటుంబ సభ్యులు మరియు కొవ్వూరు శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి కుటుంబ సభ్యులు మరియు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు మరియు నరసరావుపేట పార్లమెంటు సభ్యులు కృష్ణదేవరాయులు గారు మరియు పులివెందుల టిడిపి ఇంచార్జ్ రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పుణ్య స్నానలు ఆచరించారు.




# ఎల్ఐసి సురేష్ కుమార్కు గోవాలో ఘన సత్కారం

మాడుగుల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

ఎల్ఐసి చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్.అడ్వైజర్,ఆల్ ఇండియా టాపర్ పాలకుర్తి సురేష్ కుమార్(ఎల్ఐసి సురేష్ కుమార్ )వరలక్ష్మి దంపతులకు ఆదివారం గోవాలో ఘన సత్కారం జరిగింది. సాధారణ ఎల్ఐసి ఏజెంట్గా జీవితం ప్రారంభించి పాలకుర్తి సురేష్ కుమార్ అంచలంచెలుగా ఎదిగి చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ ఆల్ ఇండియా టాపర్ గా కర్ణాటక, తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో 14 మంది సభ్యులలో ప్రీమియం కట్టించే వారిలో టాపర్గా గుర్తింపు పొందారు.ఎన్ఐసిలో ప్రేమ కానుక కాంపిటీషన్లో విన్నర్ నిలిచి సౌత్ సెంట్రల్ జోన్ మేనేజర్ పునీత్ కుమార్, కర్ణాటక రీజినల్ మేనేజర్ జయసింహన్, ఆంధ్ర తెలంగాణ రీజినల్ మేనేజర్ చంద్రశేఖర్ పాలకుర్తి సురేష్ కుమార్(ఎల్ఐసి సురేష్ కుమార్)వరలక్ష్మి దంపతులను శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.



# మార్చి 4న మాడుగుల మోదకొండమ్మ తీర్థ మహోత్సవం

మాడుగుల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు కోరిన కోర్కెలు తెచ్చే కలపవల్లి వరాల తల్లిగా విరాజిల్లుతున్న మాడుగుల మోదకొండమ్మ తల్లి తీర్థ మహోత్సవం నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు సోమవారం సమావేశం మయ్యారు.మార్చి 4వ తేదీ మంగళవారం మంచి ముహూర్తంగా గుర్తించి తీర్థ మహోత్సవం నిర్వహించేందుకు తీర్మానం చేశారు. దీంతో అత్యంత వైభవంగా జరిపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



# పిల్లలకు ఆరోగ్య భద్రత ఎంతో అవసరం

## జిల్లా కలెక్టర్ నాగరాణి

భీమవరం: ,17ఫిబ్రవరి(ఉదయం ధ్వని)



పిల్లలలో చక్కటి ఆరోగ్యం ఉత్తమ విద్య సాధించడానికి బాటలు వేస్తుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. సోమవారం భీమవరం చింతలపాటి బాపిరాజు స్మారకోన్నత పాఠశాల ప్రాంగణం నందు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "రాష్ట్రీయ బాలల స్వాస్థ్య కార్యక్రమం" (ఆర్ బి ఎస్ కే) వాహనాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జెండా ఊపి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్రీయ బాలల స్వాస్థ్య కార్యక్రమం కింద శిక్షణ పొందిన మొబైల్ హెల్త్ టీమ్ ద్వారా పుట్టినప్పటి నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు 4డి గా పిలిచే పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులు, ఇతర లోపాలు, ఎదుగుదలలో లోపాలు ఇలా తదితర 32 సాధారణ ఆరోగ్య పరిస్థితులను ముందుగానే గుర్తించడం, ఉచిత చికిత్స, నిర్వహణ, అవసరమైన వారికి శస్త్రచికిత్సలతో సహా స్క్రీనింగ్ చేయడం జరుగుతుందన్నారు. వీరిని కేంద్ర ప్రభుత్వం సమకూర్చిన ప్రత్యేక వాహనం ద్వారా తణుకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు ఏర్పాటుచేసిన జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం (డిఇఐసి)కి పంపి వారికి అవసరమైన చికిత్సను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ డిఇఐసి కేంద్రంను ప్రత్యేకంగా పిల్లల వైద్యులు, మెడికల్ అధికారి, డెంటల్ సర్జన్, ఫిజియోథెర్పిస్ట్, సైకాలజిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, ఆడియోలాజిస్ట్ మరియు స్విచ్ తెర్పిస్ట్, ఆప్తోమీటరిస్ట్, స్పెషల్ ఎడ్యుకేటర్, స్టాఫ్ నర్సులు, తదితర 14 మంది సిబ్బందితో ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు. జిల్లాలో అందుబాటులో లేని వైద్య సేవలకు రాష్ట్ర స్థాయి హాస్పటల్స్ కు రిఫర్ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలోని విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించేందుకు టైం షెడ్యూల్ ను రూపొందించి అందుకు అనుగుణంగా పరీక్షలను నిర్వహించడం జరుగుచున్నదని తెలిపారు. పిల్లలలోని అనారోగ్య లోపాలను ముందస్తుగా గుర్తిస్తే తగిన చికిత్స చేయడానికి వీలవుతుందన్నారు. తద్వారా వారు మంచి ఆరోగ్యంతో చదువుపై దృష్టిసారించి మంచి భవిష్యత్ ను పొందగలరన్నారు. కొన్ని అనారోగ్య కారణాలను తొలి దశలో గుర్తించకపోతే జీవితాంతం అనారోగ్యంతో బాధపడే అవకాశం ఉందని స్పష్టం చేశారు. పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునేందుకు వారి పిల్లలకు ధైర్యం చెప్పి వైద్య పరీక్షలకు సహకరించాలన్నారు. సొంతంగా వైద్యం చేయించాలంటే ఇటువంటి అనారోగ్య చికిత్సలకు వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుందని, దీనిని ఉచితంగా ప్రభుత్వమే అందించడం ద్వారా పిల్లలకు ఎంతో మేలు చేకూరుస్తుందని ఆమె తెలిపారు. జిల్లాలోనీ అంగన్వాడి, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లోని 1,98,895 పిల్లలకుగాను తొలి దశలో ఏఎన్ఎం, పారామెడికల్ సిబ్బంది ఫిబ్రవరి 12 నాటికి 1,39,811 మంది పిల్లల సర్వేను పూర్తి చేసి, 5,801 మంది పిల్లలలో అనారోగ్య కారణాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. వీరిలో 3,416 మంది పిల్లలను మెడికల్ అధికారి స్క్రీనింగ్ చేసి 4 డిఎస్ పరిదిలో వున్న అనారోగ్య సమస్యలను 1,043 మంది పిల్లల్లో గుర్తించి తణుకులోని జిల్లా బాలల సత్ర చికిత్స కేంద్రం నందు వైద్య సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. తొలుత జిల్లా కలెక్టర్ ఎస్ సి హెచ్ బి ఆర్ ఎం స్కూల్ నందు 4 డిఎస్ పరిధిలోకి వచ్చే చికిత్సలకు గుర్తించిన విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వారికి ఉన్న అనారోగ్య సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. రక్తహీనతతో బాధపడేవారు ఆకుకూరలు తింటే ఆరోగ్యవంతులు అవుతారని తెలిపారు. ప్యాక్డ్ ఫుడ్స్ వంటి కురుకురేలు, ఫాస్ట్ ఫుడ్స్, కూల్ డ్రింక్స్ తీసుకోవడం బాగా తగ్గించాలని, పూర్తిగా మానేస్తే ఇంకా మంచిదని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాను నాయక్, ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్.భావన, డీఈవో ఇ.నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, కరస్పాండెంట్ కె.రామకృష్ణంరాజు, డిఎన్ఆర్ విద్యాసంస్థల సెక్రటరీ గాదిరాజు సత్యనారాయణ రాజు, ఏఎన్ఎంలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టాబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరం ను గెలిపించండి.

## టిడిపి, జనసేన నాయకులు

ఉండి ,17ఫిబ్రవరి(ఉదయం ధ్వని)



ఈనెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉభయగోదావరి జిల్లాల పట్టా బద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయాన్ని కాంక్షిస్తూ ఉండి గ్రామ టిడిపి, జనసేన పార్టీ నాయకులు డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజు ఆదేశానుసారం ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరం కు తమ అమూల్యమైన ఓటును మొదటి ప్రాధాన్యత గుర్తుపై వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యావంతుడు మంచి మనిషి నిరుద్యోగ సమస్యపై అవగాహన కలిగిన వ్యక్తి పేరా బత్తుల రాజశేఖరం అని వారన్నారు. అటువంటి వ్యక్తిని గెలిపించుకోవడం ద్వారా నిరుద్యోగ సమస్యపై చట్టసభల్లో నిరుద్యోగుల గొంతు వినిపించగలడని వారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజశేఖరం అభ్యర్థిత్వాన్ని పూర్తిగా బలపరచడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఉండి యూనిట్ ఇంచార్జ్ గురుగుబిల్లి వెంకట సత్యనారాయణ, సీనియర్ నాయకుడు చెన్నం శెట్టి ప్రసాద్, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు యర్ర రవి, జనసేన మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అడపా గణేష్, సీనియర్ నాయకులు బండారు సుబ్బారావు, కంకణాల నాని తదితర నాయకులు పాల్గొని కరపత్రాలు పంపిణీ చేస్తూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు.

# మహా కుంభమేళాలో స్నానం ఆచరించిన డిప్యూటీ స్పీకర్ రఘురామ

ఉండి: ,17ఫిబ్రవరి(ఉదయం ధ్వని)



ఉత్తరప్రదేశ్ ప్రయోగరాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజు సోమవారం చేరుకుని మహా కుంభమేళ పవిత్ర గంగా నది త్రివేణి సంగమం స్థాన ఘట్టం వద్ద స్నానం ఆచరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గంగమ్మకు హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులు ఎంతో పవిత్రంగా భావించే మహా కుంభమేళాలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని తాను కోరుకున్నట్లు ఆయన తెలియజేశారు. ఇప్పటివరకు దాదాపు 60 కోట్ల మంది మహా కుంభమేళాలో పాల్గొని ఉండవచ్చునని ఆయన అన్నారు.ఇటువంటి అవకాశం చాలా అరుదుగా దొరుకుతుందని భగవంతుడు నాకు ఈ విధంగా అవకాశం కల్పించాడని ఆయన వ్యాఖ్యానించారు. ఈనెల 26 వరకు ప్రయోగరాజ్ లో మహా కుంభమేళ జరుగుతుంది.

# విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కావొద్దు

హనుమాన్ జంక్షన్ : ,17ఫిబ్రవరి(ఉదయం ధ్వని)



విద్యార్థులు చెడువ్యసనాలకు బానిసలై తమ బంగారు జీవితాన్ని పాడు చేసుకోవద్దని అల్లూరి సీతారామరాజు జిల్లా, డొంకరాయి సబ్ ఇన్స్పెక్టర్ టి. శివకుమార్ హితవు పలికారు. సాయి క్రియేషన్స్ గన్నవరం ఆధ్వర్యంలో బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామంలోని ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు తదితర పరీక్ష సామాగ్రిని సోమవారం ఉదయం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శివకుమార్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు సోషల్ మీడియా ప్రభావంతో చెడు అలవాట్లకు బానిసలు అయితే జీవితాంతం బాధపడాల్సి ఉంటుందన్నారు. ఆడపిల్లలను వేధించటం, ముత్తు పదార్థాలు సేవించడం లాంటి సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడితే పోలీస్ కేసుల్లో ఇరుక్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఒక్కసారి పోలీసుల క్రిమినల్ రికార్డుల పేరు నమోదు అయితే అది జీవితాంతం వేటాడుతుందని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత కోల్పోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో గతంలో తాము చదువుకున్నప్పటికీ ఇప్పటికీ పోల్చి చూస్తే విపరీతమైన పోటీ ఏర్పడిందని చిన్న చిన్న ప్రభుత్వ ఉద్యోగాలకు ఉన్నత విద్యావంతుల పోటీపడుతున్నారని తెలిపారు. విద్యార్థులు చదువు పైనే దృష్టి కేంద్రీకరించి మంచి మార్కులు సాధించి జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. మరో ముఖ్య అతిథి ఏపియూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు, షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అట్లూరి రాజశేఖర్ మాట్లాడుతూ తాను కూడా ఈ పాఠశాలలోనే చదువుకున్నట్లు గుర్తుచేసుకున్నారు. విద్యార్థులు పరీక్షల పూర్తయ్యే వరకు సెల్ ఫోన్ కి దూరంగా ఉంటూ పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించాలని తద్వారా పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లల్ని చదివిస్తున్నారని వారి కష్టాన్ని గుర్తు ఎరిగి విద్యార్థులు చదువుకుని తల్లిదండ్రుల ఆకాంక్షల నెరవేర్చాలని సూచించారు. తాము ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందిస్తున్నామని విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించిన ఎస్ఎస్ క్రియేషన్స్ అధినేత డీజీఎం సాయికుమార్ ను ఈ సందర్భంగా అభినందించారు. ఫోటోగ్రఫీ రంగంలో అంతర్జాతీయ స్థాయిలో బహుమతులు అందుకున్న సాయికుమార్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించడం సంతోషకరమని ఈ పాఠశాల విద్యార్థులు సైతం జీవితంలో స్థిరపడిన తర్వాత పాఠశాల అభివృద్ధికి సాయపడాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో పదవ తరగతి ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థికి వెయ్యి రూపాయల నగదు పురస్కారం ఇస్తానని ప్రకటించారు. ఉదయ తార పత్రిక ఎడిటర్ ధనియాల అప్పారావు మాట్లాడుతూ తాము కూడా మధ్య తరగతి నుంచి వచ్చిన వారమేనని పేద మధ్యతరగతి విద్యార్థులకు కష్టాలు తమకు తెలసన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని మంచి స్థానాల్లో ఉండాలని దీవించారు. విద్యార్థులకు, పాఠశాలకు ఏ అవసరం వచ్చినా సాయం చేసేందుకు ముందు ఉంటామని హామీ ఇచ్చారు. ఈ పాఠశాలలో స్పోర్ట్స్ లో క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందిస్తానని సభాముఖంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు నల్లగంచు రామకృష్ణ, కొలుసు వాసు, పాఠశాల హెచ్ఎం దుర్గాప్రసాద్, పాఠశాల ఉపాపాధ్యాయినీ,ఉపాధ్యాయులు ఎస్.పద్మ,ఏ.ఉషా కుమారి,కే.తాత బాబు,పిడి.జి. ఎన్.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధం అమలకు ప్రజలు సహకరించారు

భీమవరం: ,17ఫిబ్రవరి(ఉదయం ధ్వని)




:భీమవరం పట్టణంలో నోరు శాతం ప్లాస్టిక్ నిషేధం అమలకు ప్రజల ముందుకు రావాలి.ప్లాస్టిక్ బ్యాగులు వినియోగించొద్దు ప్రత్యామ్నాయాలను వినియోగించుకోవాలి అని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వరరావు అన్నారు.పర్యావరణానికి హానిచేసే క్యారీ బ్యాగులు, ఇతర ప్లాస్టిక్ వస్తువులను విడనాడి, ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించుకోవాలని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వరరావు కోరారు. సోమవారం భీమవరం ఆర్టీసీ బస్టాండ్ లో శ్రీవిజ్ఞానవేదిక, పురపాలక సంఘం ఆధ్వర్యంలో 120 మంది ప్రయాణికులకు నార సంచులను ఉచితంగా అందించారు. ఆర్టీసి డిపో మేనేజర్ సత్య నారాయణ, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, స్వచ్ఛంద సేవకులు కంతేటి వెంకటరాజు, గోపి, ఆర్టీసి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మనెంట్ చేయాలి! ఏఐటీయూసీ డిమాండ్!


తాడేపల్లిగూడెం ,17ఫిబ్రవరి(ఉదయం ధ్వని)



మునిసిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మనెంట్ చేసి వారికి ఉద్యోగ భద్రత , వేతన భద్రత కల్పించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు సమస్యల పరిష్కారం కోరుతూ దశలవారీ ఆందోళనా కార్యక్రమాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మునిసిపల్ ఇన్ ఛార్జ్ కమిషనర్ కు ఏఐటీయూసీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులనుద్దేశించి డి.సోమసుందర్ మాట్లాడుతూ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన అప్కాస్ ను రద్దు చేసేందుకు కూటమి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని , అది నిజమే అయితే దానిపై ముందుగా కార్మిక సంఘాలతో చర్చించాలని , డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ సిబ్బందిని పర్మనెంట్ చేయాలన్న తమ చిరకాల డిమాండ్ ను ఇప్పుడైనా పరిగణన లోకి తీసుకోవాలని కోరారు. కార్మికులతో సంప్రదించకుండా ఏక పక్ష నిర్ణయం తీసుకుంటే ప్రతిఘటిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఏఐటీయూసీ ఏరియా కమిటీ కార్యదర్శి మందలపర్తి హరీష్ మాట్లాడుతూ ఆప్కాస్ రద్దు చేస్తే ప్రత్యామ్నాయం ఏమిటన్న అంశాన్ని చర్చించకుండా కార్మికుల పని పరిస్థితులను గందరగోళం లోకి నెట్టడం సరికాదన్నారు. కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. ఏఐటీయూసీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం ముప్పై అరువేలు ఇవ్వాలని, అవసరాల మేరకు సిబ్బంది సంఖ్య, వాహనాల సంఖ్య పెంచాలని, మూడేళ్లుగా బకాయి పెట్టిన సరెండర్ లీవు ఎన్ క్యాష్ మెంట్ , మూడు డి ఏ లు విడుదల చేయాలని కోరారు. దశలవారి ఆందోళనను విజయవంతం చేయాలని కార్మికులను కోరారు. కార్యక్రమంలో ఏరియా కమిటీ కోశాధికారి అల్లం కుమారస్వామి, మునిసిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కొడమంచిలి చంద్రరావు , ఉప్పాటి నాగరాజు, రౌతు రాజేష్, బి.శివశంకర్ , తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ పెద్దింట్లమ్మ జాతర సమన్వయ కమిటీ. సమావేశం

కైకలూరు ,17ఫిబ్రవరి(ఉదయం ధ్వని)



కైకలూరు మండలం కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి జాతర మహోత్సవాల మార్చి నెల ఒకటో తేదీ నుండి 13వ తేదీ వరకు జరగనున్న సందర్భంగా ఈనెల 18వ తేదీ అనగా మంగళవారం జాతర మహోత్సవాలకు సంబంధించి ద్వితీయ సమన్వయ కమిటీ సమావేశం ఏలూరు ఆర్డీవో డాక్టర్ ఎం అచ్యుత్ అంబరీష్ ఎంబిబిఎస్ వారి ఆధ్వర్యంలో ఈ పెద్దింటి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అన్ని శాఖలకు చెందిన అధికారులను సమన్వయం చేసుకొని నిర్వహించడం జరుగుతుందని శ్రీ పెద్దింటి అమ్మవారి ఆలయ కార్య నిర్వహణ అధికారి కూచిపూడి శ్రీనివాస్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

# గొలుగొండ తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన



గొలుగొండ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

మండలం సీహెచ్.నాగాపురం పంచాయతీ పల్లావుర గ్రామస్థులు గొలుగొండ తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన చేపట్టారు. గ్రామంలో వాటర్ ట్యాంక్ స్థలం ఆక్రమణకు గురైన స్థలంను గ్రామానికి అప్పగించాలని గ్రామానికి చెందిన మహిళలు పెద్దలు నినాదాలు చేశారు. గ్రామస్థులు మాట్లాడుతూ..ఆక్రమణదారులకు అధికారులు కొమ్ము కాస్తూ ఒక వైపే మాట్లాడుతున్నారని ఆరోపించారు. తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ నాగపురం మాజీ సర్పంచ్ కొలగాని రామారావు, సర్పంచ్ రఘురాం, సేనాపతి వరహాలు, పల్లా చిన్నబ్బాయి, అపేషు పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు

# చింతలూరు నూకాంబికా అమ్మవారి దేవస్థానంలో ఉగాది ఉత్సవాల పనులు ప్రారంభం



ఆలమూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

అమ్మలగన్నయమ్మ, ముగ్గురమ్మల మూలపుటమ్మ, సురారుల కడుపారడి బుచ్చెడియమ్మ, చాల పెద్దమ్మ అయిన చింతలూరు శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో ఉగాది ఉత్సవాలు ఎంత వైభవంగా జరుగుతాయో అందరికీ తెలిసిందే. ఫాల్గుణ బహుళ చతుర్దశి,అమావాస్య, చైత్ర శుద్ధ పాడ్యమి (ఉగాది) మూడు రోజులపాటు ప్రముఖంగా, నెల రోజులకు పైగా జరిగే తీర్థానికి లక్షలాదిగా భక్తులు తరలివచ్చే ఈ ఉత్సవాల పనుల ప్రారంభానికి మాఘ బహుళ చవితి ఆదివారం నాడు సంకటహర చతుర్థి సందర్భంగా ఆలయంలో విఘ్నేశ్వర పూజ నిర్వహించి దేవస్థానం ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి, ఆలయ అర్చకులు, ఆసాదులు శుభ ముహూర్తం చేశారు. ఉత్సవాల పనులన్నీ వేగవంతం చేస్తామని భక్తులకు ఏ ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయడానికి పూనుకొంటున్నట్లు దేవస్థానం ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి తెలిపారు.

# అల్లూరి అనుచరుడు

# గాం గంటందొర వారసులకు గృహాలు

## మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అనుచరుడు గాం గంటందొర వారసుల కోసం నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఎన్‌సీసీ) ఉచితంగా నిర్మించిన గృహ సముదాయాలను సంస్థ చైర్మన్ ఏఎస్ దుర్గాప్రసాద్,

# ఉచితంగా నిర్మించి ఇచ్చిన ఎన్‌సీసీ



కొయ్యూరు,( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అనుచరుడు గాం గంటందొర వారసుల కోసం నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఎన్‌సీసీ) ఉచితంగా నిర్మించిన గృహ సముదాయాలను సంస్థ చైర్మన్ ఏఎస్ దుర్గాప్రసాద్, జిల్లా కలెక్టర్ దినేశ్‌కుమార్ సోమవారం ప్రారంభించారు. గంటందొర వారసులైన బుచ్చిదొర, లక్ష్మణదొర, బోడిదొర, తెల్లనదొర, సోమన్నదొరలకు చెందిన 11 మంది సంతానం గాం పెంటన్నదొర, బాబూరావు, నీలకంఠం, రాంబాబు, దార మల్లేశ్వరి, బోడిదొర, సీతారామయ్య, సీతమ్మ, రాజబాబు, మలయ్యమ్మ, శివలకు యాజమాన్య హక్కు ధ్రువపత్రాలతో పాటు ఇంటి తాళాలు అందజేశారు. వారికి స్వయం ఉపాధి కల్పనకు త్వరలో చర్యలు తీసుకుంటామని కలెక్టర్, ఎన్‌సీసీ చైర్మన్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏజీకే రాజు, క్షత్రియ పరిషత్ ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీలలో అబ్బులు ప్రతిభ



బాపట్ల జిల్లా ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

ఈనెల16 తేదీన ఆంధ్ర ప్రదేశ్ బాపట్ల జిల్లా అద్దంకి శ్రీ సీతారామ కళ్యాణం మండపం నిర్వహించిన జాతీయస్థాయి ఓపెన్ కరాటే కుంగ్ ఫు తైక్వాండో పోటీలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీను జిల్లా కలవచర్ల గ్రామానికి చెందిన మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ టి అబ్బులు వెపన్ కత్తి ప్రదర్శన విభాగములో గోల్డ్ మెడల్ సాధించారు అబ్బులులను రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ అదినే రవికుమార్, ఆంధ్ర తెలంగాణ ఆస్మా జనరల్ సెక్రటరీ రూపస్ పాల్, ఆర్గనైజర్ పి రాంబాబు, గ్రాండ్ మాస్టర్ దుర్గారావు, తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా అబ్బులు మాట్లాడు చిన్ననాటి నుండి ఈ మార్షల్ ఆర్ట్స్ లో మెలకువలు తెలుసుకుని. వేలమందికి శిక్షలు ఇస్తూ ఇప్పటికీ ప్రాక్టీస్ లో ఉండడం వలన నా కష్టానికి ఫలితాలు దక్కుతుందని ఆయన అన్నారు

# నాటుసారా తరలిస్తున్న నలుగురుకి 14 రోజులు రిమాండ్



గోకవరం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

మండలంలోని కృష్ణునిపాలెం పంచాయతీ సమీపంలో బైక్‌పై సారా తరలిస్తున్న నలుగురు వ్యక్తులకు 14 రోజులు రిమాండ్ విధించడం జరిగిందని గోకవరం ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఇటికాయలపల్లికి చెందిన నలుగురు యువకులు ఆదివారం సాయంత్రం కృష్ణునిపాలెం పంచాయతీ సమీపంలో బైక్‌పై సారా తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి సోమవారం రాజమహేంద్రవరం కోర్టులో హాజరుపర్చగా జడ్జి వీరికి 14 రోజులు రిమాండ్ విధించారన్నారు

# మరో ఫెర్రో కంపెనీ మూత

## నేటి నుంచి విధులకు రావద్దంటూ 'రాజరాజేశ్వరి' కంపెనీ యాజమాన్యం ప్రకటన

## ఆందోళనకు దిగిన కార్మికులు

## నమ్మించి నట్టేట ముంచారంటూ ఆగ్రహం

## ముందస్తు నోటీసు, బకాయి జీతాలు ఎందుకు ఇవ్వలేదని నిలదీత

## ఈనెల 25న జీతాలు చెల్లిస్తామని యాజమాన్యం హామీ

## తాత్కాలికంగా ఆందోళన విరమించిన కార్మికులు



అచ్యుతాపురం, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

స్థానిక ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్)లోని రాజరాజేశ్వరి లలితా త్రిపుర సుందరి ఫెర్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం తమను నమ్మించి నట్టేట ముంచిందని కార్మికులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. మంగళవారం నుంచి కార్మికులు ఎవరూ విధులకు రావాల్సిన అవసరం లేదని యాజమాన్య ప్రతినిధులు ప్రకటించడంతో కార్మికులు సోమవారం ఆందోళనకు దిగారు. కర్మాగారంలో ఉత్పత్తి అయిన సరకును బయటకు తరలించే వరకు తమను బుజ్జగించిందని, ఇప్పుడు కంపెనీలో పనులు లేవంటూ మాయమాటలు చెబుతున్నదని ధ్వజమెత్తారు. ఇందుకు సంబంధించి పూర్వాపరాలిలా వున్నాయి. ప్రత్యేక ఆర్థిక మండలిలో రాజరాజేశ్వరి లలితా త్రిపుర సుందరి ఫెర్రో ప్రైవేట్ లిమిటెడ్ కర్మాగారంలో సుమారు 550 ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తున్నారు. ఫెర్రో ఉత్పత్తుల ధరలు అంతర్జాతీయంగా పడిపోవడంతో, గత ప్రభుత్వం విద్యుత్ ప్రోత్సహకాలు అందజేయకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో విద్యుత్ బకాయిలు పేరుకుపోవడంతో జనవరి 23న ఈపీడీసీఎల్ అధికారులు, ఈ కర్మాగారానికి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. దీంతో కర్మాగారంలో ఉత్పత్తి నిలిచిపోయింది. కార్మికులకు పనిలేకుండా పోయింది. విద్యుత్ బకాయిలు చెల్లించి ఉత్పత్తిని పునరుద్ధరిస్తామని యాజమాన్యం చెప్పింది. అనంతరం కంపెనీ యాజమాన్యం.. ముడిసరకుతో పాటు ఫెర్రో ఉత్పత్తులను కంటైనర్ల ద్వారా బయటకు తరలించడం ప్రారంభించింది. ఈ విషయం ఆలస్యంగా తెలుసుకున్న కార్మికులు ఈ నెల నాలుగో తేదీన కంపెనీకి వచ్చి ఆందోళనకు దిగారు. కంటైనర్లు కర్మాగారంలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. జీతాల బకాయిలు ఇవ్వకుండా, కర్మాగారం మూసేస్తున్నామని చెప్పకుండా.. గుట్టుచప్పుడు కాకుండా కర్మాగారంలో ఉన్న ముడిసరకుతోపాటు ఫెర్రో ఉత్పత్తులను ఎలా తరలిస్తారంటూ యాజమాన్య ప్రతినిధులపై మండిపడ్డారు. దీంతో కంగుతిన్న యాజమాన్యం.. "కర్మాగారం మూసేస్తామని ఎవరు చెప్పారు? చట్టప్రకారం కార్మికులకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఎలా మూసేస్తాం? ఉత్పత్తయిన ఫెర్రోను మాత్రమే బయటకు పంపుతున్నాం. కార్మికులు యథావిధిగా విధులకు హాజరు కావచ్చు" అని చెప్పారు. దీంతో శాంతించిన కార్మికులు అప్పటి నుంచి విధులకు హాజరవుతున్నారు. కానీ యాజమాన్యం కర్మాగారంలో క్యాంటీన్‌ను మూసివేసింది. తర్వాత ఉద్యోగులను తీసుకువచ్చి, తిరిగి తీసుకెళ్లే బస్సులను ఆపేసింది. ఈ నేపథ్యంలో మంగళవారం నుంచి ఎవరూ విధులకు రావద్దంటూ యాజమాన్యం సోమవారం ప్రకటించింది. దీంతో తాము మోసపోయామని గ్రహించిన కార్మికులు ఆందోళనకు దిగారు. ముందస్తు నోటీసు ఇవ్వకుండా, రెండు నెలల బకాయి జీతాలు చెల్లించకుండా విధులకు రావద్దంటే ఎలా అని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో దిగివచ్చిన యాజమాన్యం.. ఈనెల 25న జీతాలు చెల్లిస్తామని చెప్పడంతో కార్మికులు ఆందోళనను తాత్కాలికంగా విరమించారు.

# అచ్యుతాపురంలో విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులు

గోకవరం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

గోకవరం మండలం అచ్యుతాపురం గ్రామంలో ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులు తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. పాఠశాలలో జీఎల్ఆర్ ట్యాంకుకు గత కొన్ని నెలలుగా తాగునీరు సరఫరా కావడంలేదు. దీంతో విద్యార్థులు సమీపంలోని సచివాలయం వద్ద ఉన్న చేతిబోరు నుంచి వస్తున్న నీటిని తాగునీటి అవసరాలకు వాడుకుంటున్నారు. సుమారు ఎనిమిది నెలల నుంచి ఈ పరిస్థితి ఉన్నప్పటికీ అధికారులు కనీసం పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలలో జీఎల్ఆర్ ట్యాంకును పునరుద్ధరించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# కృష్ణ దేవి పేట రేంజ్ కార్యానికి 50 లక్షల రూపాయలతో కొత్త భవనాలు

## డిఎఫ్ఓ సామ్యూల్



గొలుగొండ ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

గొలుగొండ మండలం కృష్ణ దేవి పేట రేంజ్ పరిధి లో గల నర్సరీ ద్వారా రైతులకు ఉపయోగపడే మొక్కలు వేప, నేరుడు ,జాఫర్ ,టేకు, రోజ్ వుడ్, గన్నారా 75 వేల మొక్కలు నర్సరీ లో పెంచి రైతులకు అందించడం జరుగుతుందని అలాగే కొత్త భవనాలకు 50 లక్షల రూపాయలు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని త్వరలోనే నల్గొండ టేకు ప్లాంటేషన్ కటింగ్ చేయడానికి ప్రతి పాదములు ఉన్నంత అధికారులకు పంపించడం జరుగుతుందని డిఎఫ్ఓ తెలిపారు ఈ కార్యక్రమంలో కృష్ణ దేవి పేట రేంజర్ శ్రీనివాసరావు, డిఆర్ఓ సత్యనారాయణ, గార్డ్ ఎరుకలమ్మ, వాచర్ గణపతి, బేస్ క్యాంపస్ సిబ్బంది పాల్గొన్నారు

"PUBLIC RULE" Telugu Daily Printed, Published and owned by ADHIKARI JAGADEESWARARAO, D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. Published at D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Anakapalli, Visakhapatnam-531 021.